నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
21 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





# రామరాజ్యాన్ని గెలిపిద్దాం

## బైక్ ర్యాలీతో హోరెత్తిన మండల కేంద్రం - మే13న మన సత్తా ఏమిటో చూపుదాం

## అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రం: కందుల నారాయణరెడ్డి

## రాక్షసపాలనకు చరమగీతం పాడండి: ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ ఎంపీఅభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి పార్టీ పి.కృష్ణారావులు తర్లుపాడు మండలంలోని సీతానాగులవరం నుండి మండల కేంద్రమైన తర్లుపాడు వరకు అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. నగరవీధులలో రోడ్డుషో నిర్వహించారు. అనంతరం నాయుడుపల్లి కాలనీలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ ఇమిడి కాశీనాథ్‌లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రజలు రాక్షస పాలన ను తలపించారని, ఏ ఒక్కరికి మనశ్శాంతి లేదని ఈ విషయాన్ని రాష్ట్రంలోని

మిగతా 12లో

# 22న సాంబన్న నామినేషన్

## క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ

## తరలిరానున్న టిడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

## శ్రేణులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు



పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి , తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈనెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా మార్టూరు, మార్టూరు గన్నవరం రోడ్డులోని వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దండుదోవ మీదుగా యనమదుల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అక్కడ నుంచి యద్దనపూడి మీదుగా జాగర్లమూడి మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తారు. అనంతరం పెద్దవారిపాలెం ఆంజనేయ స్వామి విగ్రహం, చర్చల్లో ప్రార్థనలు అక్కడ నుంచి కొల్లావారిపాలెం మీదుగా పర్చూరు చేరుకుంటారు. అనంతరం బొమ్మల సెంటర్లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం పర్చూరు తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ ర్యాలీకి టిడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే ఏలూరి అభిమానులు తరలిరానున్నారు. ఈ మేరకు ఇప్పటికీ గ్రామ స్థాయి నుంచే పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ర్యాలీకి తరలి వచ్చే నేతలకు, కార్యకర్తలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ మహోత్సవ వేడుకకు నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఏలూరి పిలుపునిచ్చారు.

# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో జోరుగా చేరికలు

దర్శి, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని, అయన ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన వై.సి.పి కార్యకర్తలు ఆ పార్టీని వీడి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని చెప్పారు. తోబుట్టువులు షర్మిల, సునీతకు న్యాయం చేయలేని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏమి న్యాయం చేస్తారని ధ్వజమె



త్తారు. తాళ్లూరు మండలం దోసకాయల పాడు చెందిన 30 కుటుంబాలు టిడిపిలో చేరారు. దర్శి మండలంలోని కోర్లమడుగు చెందిన ఎస్సి



కాలనీకి చెందిన గుంటూరు ఏసోబు గుండా శ్రీను టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు.

# హెడ్‌మాస్టర్‌పై చర్యలు తీసుకోండి

## ఉద్యోగం ఇప్పిస్తానంటూ

## రూ.10.50 లక్షలు తీసుకొని బెదిరింపులు

## మీడియాతో ఒంగోలు వాసి సంధ్యలత ఆవేదన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగం ఇప్పిస్తాంటూ నమ్మ బలికి రూ.10.50 లక్షలు తీసుకొని మోసం చేశారని కనిగిరి మండలం కంచన వారిపల్లి హైస్కూల్ హెడ్ మాస్టర్ చింటా విజయ భాస్కర్ మోసం చేశారని ఒంగోలు వాసి సంధ్యలత ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలులో ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో హెడ్ మాస్టర్ చేతిలో మోసపోయిన తీరును వివరించారు. ఒంగోలుకు చెందిన వాసి సంధ్యలత తన భర్తకు ఉద్యోగం ఇప్పిస్తానంటూ కనిగిరి మండలం కంచనవారిపల్లి హైస్కూల్‌లో హెడ్‌మాస్టర్‌గా పని చేస్తున్న చింటా విజయ భాస్కర్‌రెడ్డి నమ్మబలికారు. డిఈవో తెలుసు, పై అధికారులు తెలుసు అంటూ వారికి ఊదరకొట్టారు. ఈ క్రమంలో బాధితులు హెడ్‌మాస్టర్‌కు రూ.10.55 లక్షలు ఇచ్చారు. అప్పటి నుండి రోజులు గడుస్తున్నా, ఉద్యోగం రాలేదు. హెడ్ మాస్టర్‌ను అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతోంది. అనుమానం వచ్చిన భార్య సంధ్యలత గట్టిగా అడగగా తాను పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలం వెల్లదీస్తూ వచ్చారు. మోసం పోయామని గ్రహించిన గట్టిగా అడుగుగా బెదిరింపులకు పాల్పడున్నారని బాధితురాలు సంధ్యలత వాపోయింది. తన భర్త ఉద్యోగం కోసం బంగారం బ్యాంకులో పెట్టి మరీ డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. డబ్బులు అడిగితే ఇంటికి వచ్చి మరి ఎవ్వరికి చెప్పొద్దంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. హెడ్ మాస్టర్‌పై చర్యలు తీసుకోని, మా డబ్బులు మాకు తిరిగి ఇప్పించాలని పోలీసు శాఖకు, ఉన్నతాధికారులను వేడుకుంటుంది.

# మూడో రోజు 14 మంది నామినేషన్లు

- ఒంగోలు పార్లమెంట్‌కు 4, అసెంబ్లీకి 10 నామినేషన్లు
- ఎస్ఎన్‌పాడు, మార్కాపురం, కనిగిరి అసెంబ్లీలకు నామినేషన్లు నిల్
- ఒంగోలు వైసిపి ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నామినేషన్ దాఖలు
- ఎమ్మెల్యే బాలినేని, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, టిజేఆర్‌తో కలిసి నామినేషన్ అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మూడో రోజు ప్రకాశం జిల్లాలో ఒంగోలు పార్లమెంట్ నియోజక వర్గం, 8 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 14 మంది శనివారం నామినేషన్లు వేశారు. నామినేషన్ల ప్రక్రియలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు కలిపి మొత్తం 14 మంది 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఒంగోలు పార్లమెంట్‌కు 4 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి ఒంగోలు ఎంపి అభ్యర్థి



చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నామినేషన్ వేశారు. మాజీ మంత్రి,

మిగతా 3లో

## ఆంధ్ర టార్చ్ బేరర్ జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు బాపట్ల నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి, ఈ వేడుకల్లో టీడీపి,బీజేపీ, జనసేన నాయ ఓకులు, అభిమానులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే నారా చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో చురుకుగా ఉండే వారని, గొప్ప విజనరీ నాయకుడుని మరో సారి ఈ రాష్ట్రా నికి ముఖ్యమంత్రిగా చెయ్యాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన అభిమానులు, కార్యకర్తలను ద్దేశించి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి మీడియా ముఖంగా శుభాకాం క్షలు తెలిపారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వినయ్ రాజు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న కొచ్చర వినయ్ రాజు. డబ్బులు ఖర్చు పెట్టి జన సమీకరణ చేయలేని పేద స్వతంత్ర అభ్యర్థి ఉన్నతమైన ఆలోచనలతో బాపట్ల ప్రజల భవిష్యత్తును మార్చాలని దృఢమైన సంకల్పంతో అభివృద్ధిని వీర తిలకం దిద్ది రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.ఎలక్షన్ సమయంలో చుట్టం చూపుగా వచ్చి బాపట్ల ప్రజలను మాయమాటలతో నమ్మబలికి సినిమా స్టూడియో కట్టి నిరుద్యోగ సమస్యను తీరుస్తామని దొంగ హామీలు ఇవ్వటం మానుకోవాలని ఈ తేరు ప్రచారంలో బాపట్ల అభివృద్ధి నాలుగు రోడ్లు చూడాలంటే ఆటోల ద్వారా రవాణా సౌకర్యం కల్పిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని గొర్రె కసాయి వాడినే నమ్ముతుందని గత ఎన్నికలు నిరూపించాయని ఈసారైనా ఓటరు చైతన్యవంతుడై స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## స్వేచ్ఛగా పతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఎస్పీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్వేచ్ఛగా ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించి కోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. మండలంలోని రాంభట్ల వారి పాలెం 262 పోలింగ్ బూతును గుళ్ళపల్లి 231 పోలింగ్ బూత్లను శనివారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైతే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఉన్నాయో వాటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగిం చుకునేందుకు బందోబస్తు కల్పిస్తామన్నారు. అన్ని మండ లాల్లో ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. వాహనదారులు వాహనాలలో ఎక్కువ మొత్తం లో నగదును తీసుకువెళ్లరాదని ఆయన సూచించారు. అలా తీసుకువెళ్లినచో నగదును సీజ్ చేయటం జరుగు తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి టి. మురళీ కృష్ణ, రేపల్లె సీఐ ఏ. మల్లికార్జునరావు, ఎస్సై సురేష్, పంచా యతీ కార్యదర్శి ఈ. విజయబాబు, వీఆర్వో రమేష్ , పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఎస్.ఎస్.టి బృందాలను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టడానికి చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్, నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పసుమర్తి వారి పాలెం లోని అల్లూరి లాకులు వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్‌లను జిల్లా ఎస్పీ ఏప్రిల్ 20న శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న వాహన తనిఖీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులు నగదు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువులను ఆశగా చూపి ప్రజలను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది కనుక చెక్ పోస్ట్ లలో వాహన తనిఖీలు నిర్వహించే సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఇతర వస్తువులను కట్టడి చేయాలన్నారు. తనిఖీ చేసిన వాహనాల యొక్క వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలని సూచించారు. వాహన తనిఖీలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయించాలన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ.50,000/- కంటే ఎక్కువ నగదు ఎవరైనా తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు, పరిమితికి మించిన నగలు తీసుకువెళ్ల వద్దని, ఒకవేళ అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్ళవలసి వస్తే వాటికి సంబంధించిన ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాటి వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. కనుక ప్రజలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ మల్లికార్జున, ఎస్.ఎస్.టి టీమ్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం టీడీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ యువ నాయకులు వేగేశన రాకేష్ వర్మ పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మనందరం సమిష్టిగా కష్టపడి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మను గెలిపించుకొని చంద్రబాబు నాయుడు కు పుట్టినరోజు కానుకగా ఇద్దమన్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి ,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య,కుంచాల నాగిరెడ్డి ,దొప్పలపూడి రాజశేఖర్,మద్దిబోయిన బుల్లియ్య ,షేక్ బాజి ,కట్టా సుజాత,పిట్టు చంద్రశేఖర్ రెడ్డి, ప్రకాశరావు ,అంగిరేకుల ఏడుకొండలు ,సయ్యద్ రఫీ,పఠాన్ అహ్మద్ బాష ,మాజీ కోఅప్షన్ సభ్యులు బాష ,జిలాని ,నక్కల వెంకటరాజు ,పందరబోయిన శ్రీనివాసరావు ,నక్కల శేషయ్య ,మిక్కిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె రూరల్ మండలంలో అధికార వైసీపీకి షాక్



రేపల్లె, మేజర్‌న్యూస్: వైసీపీని వీడి జనసేనలో చేరిన ఉప్పూడి సెగ్మెంట్ ఎంపీటీసీ అల్లంశెట్టి సతీష్ బాబు, అరవపల్లె ఉప సర్పంచ్ భూపతి బాలకృష్ణనియోజ కవర్గం లోని ఉప్పూడి ఎంపీటీసీ అల్లంశెట్టి సతీష్ బాబు వైసీపీని వీడి జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. అల్లంశెట్టితో పాటు అరవపల్లి పంచాయితీ ఉప సర్పంచ్ భూపతి బాలకృష్ణ సైతం జనసేనలో చేరారు. వీరిద్దరకీ జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్ జనసేన జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన గుం టూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడు తూ.. పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనలో చేరిన ఉప్పూడి ఎంపీటీసీ, అరవపల్లె ఉప సర్పంచ్ ను అభినందిం చారు.దశాబ్దా కాలంగా వైసీపీ కోసం పనిచేసిన అల్లంశెట్టి సతీష్ బాబు కుటుంబ సభ్యులపై సొంత పార్టీ నేతలే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయటాన్ని ఆయన ఖండించారు. గ్రామ అభివృద్ధి కోసం మాట్లాడినందుకు.. ఎంపీటీసీ కుటుంబ సభ్యులపై అట్రాసిటీ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ఈ మేరకు రేపల్లె నియోజకవర్గంలో కూటమి బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ గెలుపు కోసం జనసైనికులు కృషి చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి: జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

- పోలింగ్ కేంద్రాల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి
- గతంలో అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలు గుర్తింపు



నగరం, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భ యంగా వినియోగించుకునేందుకు, ప్రశాంత వాతావ రణంలో ఎన్నికలు నిర్వహణే లక్ష్యంగా పూర్తిస్థాయిలో తగిన చర్యలు గైకొంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ అన్నారు. శనివారం నగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నగరం, బోరమాదిగపల్లి, ఏలేటిపాలెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వకుల్‌జిందాల్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల చుట్టూ పటిష్ట బందోబస్తుతోపాటు ఆయా కేంద్రాల్లో పోలింగ్‌కు ముందు రోజే తగిన భద్రతాపరమైన లైటింగ్, క్యూలైన్లు, బారికేట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచిం చారు. గతంలో అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగాను, మిగిలిన వాటిని సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలకు తావులేకుండా పూర్తి భద్రతా చర్యలు తీసుకోవాల ని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నిత్యం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. నిజాంపట్నం, చందోలు పరిధిలోని ఎస్ఎస్‌టి బృందాల విధులు, వాహన తనిఖీలు, వారి పనితీరు పరిశీలించి తగు సూచనలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల పోటీలో ఉన్న అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరుగుతుందని ఎస్పీ వకుల్‌జిందా ల్ తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ టి. మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ మల్లిఖార్జునరావు, నగరం ఎస్ఐ పి. కోటేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర వర్మ నామినేషన్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లని యోజకవర్గం టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి కూ టమి అభ్యర్థిగా వేగే శన నరేం ద్ర వర్మ నే డు నామినేషన్ వేస్తున్నట్లు బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం శనివా రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిట్టలవాని పాలెం మండలం అల్లూరు శ్రీ లక్ష్మి నరసి ంహ స్వామి వారి గుడి లో ప్రత్యేక పూజ లు నిర్వహించి అల్లూరు, ఖాజీపాలెం, పిట్టల వాని పాలెం, చందోలు, రెడ్డిపా లెం, బిడారు దిబ్బ, బుధాం, కర్లపా లెం, నందిరాజు తోట, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్, తరువాద కొత్తపాలెం, శ్రీని వాస మహల్, గడి యార స్తంభం, పాత బస్టా డ్ మీదగా తహసిల్దార్ కార్యాలయంచే రుకొని నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందం గా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## అనగానికి మద్దతు గా టీడీపీ లో చేరిక



రేపల్లె, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలం గరువుపాలెం పంచాయతీ పిల్లల వారిపాలెం గ్రామానికి చెందిన అంబటి అంకమ్మరావు, వెంకటేశ్వరరావు, సాయిబాబు, అరవ వెంకన్న, కంబాల నాగేశ్వరరావు, కంబాల వెంకటేశ్వరరావు, అరవ శివరామకృష్ణ, పిల్లల వెంకటేశ్వరరావు, చందనం యానాదిరావు 20 కుటుంబాల వారు శనివారం సనక వెంకటరావు, విశ్వనాథుని అంకమ్మరావు ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు.వీరికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయ కులు కొలసాని రాము, చీకటి సాంబశివరావు, ఓగిబోయిన వెంకట్ యాదవ్, కొక్కు దేవకి, తుంగల శ్రీనివాసరావు, అంబటి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# సౌండ్ చేస్తే చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ



**శబ్ద కాలుష్యం సృష్టించే సైలెన్సర్లు వాడే బైకర్లపై పోలీసు కొరడా**

**- జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్,**
**- 118 వాహనాలు సీజ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: విపరీత ధ్వని చేసే సైలెన్సర్లు అమర్చి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ హెచ్చరించారు. విపరీతమైన ధ్వని పుట్టించే మాడిఫైడ్ సైలెన్సర్లు వాడే బైకర్ల నియంత్రణే లక్ష్యంగా ఎస్పీ ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమయ్యే మాడిఫైడ్ సైలెన్సర్లతో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిపై మోటర్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటు న్నారు. మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి వాహన తయారీదారులు ఇచ్చిన సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దాన్నిచ్చే సైలన్సర్లతో ప్రయాణించే వాహనాలను ఉపేక్షించమన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్ అమర్చుకుని శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధిస్తామన్నారు. బైకులకు కంపెనీలు నిర్ధేశించిన సైలెన్సర్స్ తీసివేసి వేరే సైలెన్సర్లను అమర్చడం వలన ధ్వని, గాలి కాలుష్యం జరుగుతుందని, అంతేగాక బైకు పికప్, మైలేజ్ తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని, కావున ఎవరూ కూడా మోడిఫైడ్ సైలెన్సర్లను వాడరాదని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలకు రణగొణ ధ్వనులు చేసే సైలెన్సర్ అమర్చుకొని ప్రజలకు, తోటి ప్రయాణికులకు అసౌకర్యం కల్గించకుండా బాధ్యతాయుతంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు. పోలీసులు నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 118 వాహనాలను పట్టుకున్నారు.

# మాదిగ మహిళ హత్య కేసులో రిలీఫ్ మంజూరు చేయించిన దళిత నేత నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎట్టకేలకు రెండు సంవత్సరముల నాలుగు నెలలు తరువాత ఒంగోలు పట్టణంలో జరిగిన మాదిగ మహిళ కోడూరి శాంతి హత్య కేసులో దళిత నేత నీలం కృషితో ఎనిమిది లక్షల పాతికవేల రూపాయలు రిలీఫ్ మరియు డిఏతో కూడిన ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ నెలకు 5000 చొప్పున దళిత నేత నీలం నాగేంద్రరావు మంజూరు చేయించారు. కోడూరు శాంతి అనే మాదిగ మహిళ ఒంగోలు మహేంద్ర నగరంలో షేక్. అహ్మద్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తుంది. ఈ క్రమంలో వారి బంధువైన షేక్ జిలాని కోడూరు శాంతి దగ్గర 20 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించకపోవడంతో శాంతి జిలాని వాళ్ళ బంధువులు ఇంటికి వెళ్లి డబ్బులు విషయంపై నానాయాగి చేసింది. అంతట కక్ష పెంచుకున్న జిలాని మహేంద్ర నగర్ లోని కోడూరి శాంతి ఇంటిలోకి వెళ్లి తేదీ 28/12/2021 సంవత్సరంలో శాంతి మొఖంపై దిండు వేసి చంపినాడు. ఈ కేసు మొదట క్రైమ్ నెంబర్ 282/21 అనుమానాస్పద మృతిగా ఒంగోలు టూ టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు. ఎట్టకేలకు రెండు సంవత్సరముల నాలుగు నెలల తరువాత కలెక్టర్ రిలీఫ్ ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ హతురాలి సోదరి యశోదను గార్డియన్‌గా నియమిస్తూ కుమారుడు వినయ్ పాల్కు జాయింట్ అకౌంట్‌గా 8 లక్షల 25 వేల రూపాయలు, ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన రిలీఫ్ పెన్షన్ ఆర్డర్‌ను శనివారం తన కార్యాలయంలో శాంతి కుమారుడు, సోదరికి దళిత నేత నీలం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య మరియు కాకుమాను రవి, దేవరపల్లి రమణయ్య పాలేటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## 22న వైపాలెంకు వైఎస్ షర్మిల రాక

**- అసెంబ్లీ అభ్యర్థి అజితారావు నామినేషన్, బహిరంగ సభను విజయవంతం చేయాలి**
**- మీడియాతో డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల యర్రగొండపాలెంకు వస్తున్నట్లు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. వైపాలెం అసెంబ్లీ అభ్యర్థి బూదాల అజితారావు నామినేషన్ కార్యక్రమానికి హాజరౌతారని, జరిగే బహిరంగ సభలో పాల్గొరని శనివారం ఒంగోలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈదా పర్యటన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం 10గంటలకు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదాల అజితారావు నామినేషన్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలరెడ్డి ముఖ్యఅతిథిగా రానున్నారు. నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ ఏడు నియోజకవర్గాల అభ్యర్థులు, రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యవర్గ కమిటీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు అందరూ వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, పిసిసి సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధికార ప్రతినిధి ప్రసన్నరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల మోషే, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోరంట్ల కోటేశ్వరరావు, ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు 14 మంది నామినేషన్లు

**మొదటి పేజీ తరువాయి** ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, సంతనూతలపాడు శాసన సభ్యులు టిజెఆర్ సుధాకర్‌బాబులతో కలిసి నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఏఎస్ దినేష్ కుమార్ నామినేషన్ పత్రాలను అందజేశారు.

**ఒంగోలు పార్లమెంట్‌కు...**

ఒంగోలు పార్లమెంట్‌కు వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నామినేషన్ వేశారు. చెవిరెడ్డి లక్ష్మీ వైసిపి అభ్యర్థిగా ఒక సెట్టు నిమినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా రాయపాటి జగదీష్, ఆకుమళ్ల మల్లికార్జునరెడ్డిలు నామినేషన్లు దాఖలు చేశారు.

**అసెంబ్లీలకు....**

యర్రగొండపాలెం అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా గొట్టిముక్కల సుజాత నామినేషన్ దాఖలు చేశారు. దర్శి అసెంబ్లీకి టిడిపి అభ్యర్థిగా గొట్టిపాటి లక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. బహుజన సమాజ్ పార్టీ నుండి ఇత్తడి శివ ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. సంతనూతలపాడు అసెంబ్లీకి నామినేషన్లు దాఖలు కాలేదు. ఒంగోలు అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా చప్పిడి రవిబాబు నామినేషన్ వేశారు. కొండేపి అసెంబ్లీకి వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ నామినేషన్ వేశారు. ఫిరమిడ్ పార్టీ తరుపున బాలకోటయ్య మెండ నామినేషన్ దాఖలు చేశారు. బిఎస్‌పి అభ్యర్థిగా రావినూతల మాత్రిక నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మామిడి మాల్యాద్రి నామినేషన్ వేశారు. మార్కాపురం అసెంబ్లీకి ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. గిద్దలూరు అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా బాలసాని మాల్యాద్రి రెడ్డి, కొప్పోలు నరసింహులు నామినేషన్ దాఖలు చేశారు. కనిగిరి అసెంబ్లీకి ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

# డయాబెటిస్ నియంత్రణ కోసం ఉసిరికాయను ఎలా ఉపయోగించాలి?

డయాబెటిస్ అనేది ఇతర వ్యాధుల కంటే భారతీయులను ఎక్కువగా బాధించే సమస్య. కొన్ని దశాబ్దాల క్రితం వెంటాడే ఈ సమస్య ఇప్పుడు చాలా మందిని వెంటాడుతోంది. ఇది వంశపారంపర్యత నుండి వస్తుంది. జీవనశైలి నుండి వస్తుంది. డయాబెటిస్ వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా నయం చేయలేము. కానీ మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామంతో దీన్ని నియంత్రణలో ఉంచవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు శరీరంలో చక్కెరను అదుపులో పెడితే ఇతరుల మాదిరిగానే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చు. డయాబెటిస్‌ను అదుపులో ఉంచడానికి చాలా హెూం రెమెడీస్ ఉన్నాయి, వాటిలో ఒకటి గూస్‌బెర్రీ. డయాబెటిస్ నియంత్రణలో గూస్బెర్రీ ఎలా సహాయపడుతుందో మరియు ఎలా తినాలో ఇక్కడ చూడండి: గూస్బెర్రీ (ఆమ్లా లేదా ఉసిరికాయ) ప్రయోజనాలు భారతీయులైన మనం దీనిని అనేక విధాలుగా ఉపయోగిస్తాము, వాటిలో ఊరగాయ. ఆహా .. ఎంత రుచికరమైనది. ఉప్పు, కారం వేసి ఆనందిం చండి. మీరు దీన్ని జ్యూస్ రూపంలో, పౌడర్ రూపంలో తీసుకోవచ్చు. ' దీన్ని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ వస్తుంది. క్లోమంలో మంట సంభవించిన పుడు, ఇన్సులిన్ విచ్ఛిన్నమవు తుంది, దీనివల్ల శరీరంలో చక్కెర పెరుగుతుంది. గూస్బెర్రీ ప్యాంక్రియాస్ సరిగా పనిచేయడానికి సహాయపడు తుంది. ఆమ్లంలో క్రోమియం అనే ఖనిజ పదార్థం ఉంటుంది. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తికి కూడా ఇది చాలా సహాయపడు తుంది. ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉందని ఆర్కైవ్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్ లో ప్రచురించిన ఒక అధ్యయనం పేర్కొంది. శరీరంలో చక్కెర శాతం పెరగడానికి మానసిక ఒత్తిడి కూడా ఒక కారణం. దీన్ని నివారించడంలో గూస్‌బెర్రీ కూడా సహాయపడుతుంది. డయాబెటిస్ నివారణకు ఉసిరికాయను ఎలా ఉపయోగించాలి? 2 గూస్బెర్రీ (ఉసిరికాయలు) 2-3 తులసి ఆకులు 1 కప్పు నీరు రాత్రిపూట గూస్బెర్రీని కట్ చేసి తులసి ఆకులతో పాటు ఒక గ్లాసు నీటిలో ఉంచండి. ఉదయం లేచి ఆ నీరు త్రాగాలి. ఇది అల్పాహారం ముందు తీసుకోవాలి. దీన్ని కూడా ఉపయో గించవచ్చు గూస్బెర్రీ చెక్కు చెదరకుండా తినండి, తరువాత నీరు త్రాగాలి. యాసిడ్ జ్యూస్ తీసుకోండి, ఉద యం అల్పాహారం ముందు తాగండి. ఉసిరికా యను పొడిని తీసుకోండి, రోజూ ఉదయం ఒక టీస్పూన్ ఉసిరికాయపొడిని ఒక గ్లాసు నీటిలో కలిపి త్రాగాలి. ఏదైనా దుష్ప్రభావం ఉందా? గూస్బెర్రీ తిన డం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేవు, అయిన ప్పటికీ మందులు వాడేటప్పుడు మీరు వైద్యుడిని సంప్ర దించాలి. గూస్బెర్రీ తినడం వల్ల కలిగే కొన్ని ప్రయో జనాలు కంటి ఆరోగ్యానికి, చర్మ ఆరోగ్యానికి మంచివి. అలాగే యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ సమస్య రాదు.



## వేమూరులో ఒక నామినేషన్




వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్:వేమూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం ఒక నామినేషన్ దాఖలు అయింది. పిరమిడ్ పార్టీకి చెందిన కట్టెపోగు విజయకుమార్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.తుళ్లూరు మండలం నక్కల గ్రామానికి చెందిన విజయ్ కుమార్ తన అనుచరులతో నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ పత్రాలు సమర్పించిన తర్వాత రిటర్నింగ్ అధికారి వసంతరాయుడు అభ్యర్థి చేత ప్రమాణం చేయించారు.

## ఘనంగా పట్టభద్రుల దినోత్సవం

కర్లపాలెం, మేజర్న్యూస్ .కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయితీ ఎస్టి కాలని అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాడి కార్యకర్త ఎన్.వి పద్మావతి ఆధ్వర్యంలో పట్టభద్రుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేషు కుమారి పాల్గొని ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శేషు కుమారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఆటపా టల ద్వారా పూర్వపు విద్యనందించడంతో పాటు పౌష్టికా హారం ఇస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు 3 నుం చి 6 ఏళ్ల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రా లకు పంపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్తలు, తల్లులు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్పర్సన్ వెంకాయమ్మ, నందిని రెడ్డి



దొనకొండ, మేజర్న్యూస్: నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటూ వారి బాగు కోరుకునే బూచేపల్లి కుటుంబం నుంచి వైఎస్ఆర్సిపి దర్శి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆయన సతీమణి నందిని రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం దొనకొండ పంచాయతీలోని బేతాళపురం, శివాజీ నగర్, అర్బస్తాన్, అబ్బాపురం, గుట్టమీద పల్లెలో శనివారం గడపగడపకు తిరుగుతూఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదరించి ఆశీర్వదించండి దర్శి నియోజకవర్గనీ అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. తమ కుటుంబాన్ని ఎంతగానో ఆదరిస్తున్న దొనకొండ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, మండల ఇన్చార్జి కాపా రమణారెడ్డి, దొనకొండ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, మహిళలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి పలు కుటుంబాలు చేరిక



యర్రగొండపాలెం, మేజర్న్యూస్: మండలంలోని గుర్రపు శాల గ్రామంలో శనివారం వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోనికి పలు కుటుంబాల వారు చేరడం జరిగినది. తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీలోకి చేరిన వారిని తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ జాతీయ అధ్యక్షుల జన్మదిన వేడుకలు







రేపల్లె, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు డు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందించాలని స్థానిక ఎమ్మెల్యే అన గాని సత్యప్రసాద్ అన్నారు శనివారం చంద్రబాబు నాయుడుకు 74 జన్మదినోత్సవాని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అనగానే మాట్లాడుతూ పరిపాలన అందించడంలో చంద్రబాబును మించిన వారు ఎవరూ లేరని ముందు చూపుతో రానున్న తరాలకు మంచి జరగాలని పూర్వసంకల్పంతో కొత్త సంస్కరణ లకు మార్గాలు వెతుకుతున్న వ్యక్తి చంద్రబాబు అని అన్నారు రానున్న ఎన్నికలలో కోటమీ అభ్యర్థులను గెలిపించి చంద్రబా బుకు జన్మదిన బహుమతిగా ముఖ్యమంత్రి పేట్టన అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి సుబ్బా రావు, గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) తాతా ఏడుకొ ండలు, కొలసాని రాము,పం తాని మురళీధరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తాళ్లూరులో చంద్ర బాబునాయుడు జన్మదిన వేడుకలు**

పట్టణంలోని ఉన్న ఎన్టీఆర్ భవన్ నందు తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబుల్ రెడ్డి, ఇంఛార్జి గుమ్మడి సాయి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, జనసేన పార్టీ నాయకులు కూటాల ప్రసాద్, దర్శి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దిన్, ఎస్సి సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధ రావు, క్లస్టర్ ఇంఛార్జి రాచకొండ వెంకట్రావు, కైపు నాగర్జున రెడ్డీ, పాలెం అంజి రెడ్డీ, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బడే, తాళ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు మారం వెంకా రెడ్డి, సీనియర్ నాయకులు కైపు రామకోటి రెడ్డి, ఐ.శ్రీనివాస్ రెడ్డి, శివ నాగిరెడ్డి, హనుమ రెడ్డి, గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన )పాశం సూరిబాబు, బెల్లంకొండవా రిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్టా నరసింహారావు, తెలుగు యువత వై.సుధాకర్ రెడ్డి, జాస్తి గిరిబాబు, సానే సురేశ్, వీర నాగిరెడ్డి, నేరేళ్ళ కిశోర్, డాని, అన్వర్, వలి, ఎఫ్రామ్, సుబ్బారావు, కృష్ణారెడ్డీ, బీసీ సెల్ నాయకులు వగ్గంపల్లి నాగేశ్వర రావు, మాగంటి శ్రీను, వై.అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

**దొనకొండ, చంద్రబాబు జన్మదిన వేడుకలు**

మండల పరిధిలోని దొనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం నాయకులు, కార్యకర్తలు కలసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించారని ఆయన ఆశయాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు అందరూ బాగుండాలని కోరుకుంటున్న చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, మండల ఇన్చార్జి ఉడత శ్రీనివాస్ కొమ్మతోటి సుబ్బయ్య, మోడీ వెంకటేశ్వర్లు, కుందుర్తి లక్ష్మణ్, పులిమి రమణ యాదవ్, రాచగోర్ల వెంకటయ్య, తోహిద్, విప్పర్ల లక్ష్మీరావు, దుగ్గంపూడి చెంచయ్య, మన్నెం గాలయ్య, కేశవ, కమ్మ వెంకటనారాయణ, పత్తి వెంకటేశ్వర్లు, బిజెపి జనసేన, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనగాని సత్యప్రసాద్ గెలిపే మా ధ్యేయం: కుమారస్వామి



చెరుకుపల్లి, మేజర్న్యూస్: సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను గెలిపించాలని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని ఆరేపల్లి పంచాయతీ ఉచా వారి పాలెం లో శంఖారావు కార్యక్రమం తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసి నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే ప్రజలకు మంచి పరిపాలన ఉంటుంది. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా గ్రామాలలో అభివృద్ధి జరగాలన్న సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దూళ్ళు సురేష్, ఉపాధ్యక్షులు పృధ్వి, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, ఏనుగులు కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి ఉయ్యూరు శివకృష్ణ, నాగుల నరేంద్ర, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఉచ కిరణ్, చందు గంగా రత్తయ్య, ఊచ రాంబాబు, ఊచ శ్రీనివాసరావు, చందు అనిల్, పులిగడ్డ పవన్, ఊచ వెంకటేష్, ఊచ ప్రసాద్, దాసరి శ్రీనివాసరావు, మత్తి పవన్ కృష్ణ, పి రామకృష్ణ ప్రసాదం వెంకటేశ్వరరావు, ఉప్పల నాగేశ్వరరావు, రాము షేక్, వీరంకి వెంకట శివ, దొంతు బోయిన సీతారెడ్డి, అక్కల రామసుబ్బారెడ్డి, కాటూరి శ్రీహరి, లచ్చి వెంకటేష్, అట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమైక్య చలివేంద్రం ప్రారంభం



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వెలుగు ఏపీఎం డి.పిచ్చయ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ పీడి ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ బాబు, ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు, ఎస్బిఐ మేనేజర్ దేవరకొండ బాబు, ఆల్ఫా గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎన్ విజయభాస్కరరావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పైన తెలిపిన ముఖ్య అతిథులు సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డిఆర్డిఎ పిడి ఆదేశాలను ఎస్బిఐ మేనేజర్ వారి ఆర్థిక సహకారంతో స్థానిక బస్టాండ్ సెంటర్లో చలి వేంద్రాన్ని వేసవి కాలంలో ప్రారంభించడం చాలా సంతోషాన్ని ఇస్తుందని వారన్నారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చే బాటసారిలకు, ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతగానో దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరిని వారు అభినందించారు. వారితోపాటు వెలుగు ఏపీఎం డీ పిచ్చయ్య, నెహ్రూ యూత్ మండల అధ్యక్షుడు బెడుదూరి పుల్లయ్య తదితరులు ప్రసంగించారు. ప్రారంభించిన తొలి రోజు ఆల్ఫా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎన్ విజయ భాస్క రరావు ఆర్థిక సహకారంతో మజ్జిగతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు పి.సాయిలు, నాగభూషణం, ఆదాం, మండల సమైక్య సభ్యులు కొప్పరపు రత్తమ్మ, వివోఏలు, డ్వాక్రా సంఘాల మహిళా సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 24న 'ఉగ్ర' నామినేషన్‌కు భారీగా తరలి రావాలి

**- టీడీపీ నేతలకు దిశా నిర్దేశం చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు**



పామూరు, మేజర్న్యూస్: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి కనిగిరి లోని నామినేషన్ వేయు సందర్భంగా జరిగే నామినేషన్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా భారీగా తరలిరావాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి రావాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని గ్రామా లలో విస్తృతంగా పర్యటించి టిడిపి నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 24న కనిగిరిలోని టిడిపి కార్యాలయం నుంచి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి మండలం లోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి రామారావు, బద్దిపూడి మార్కు, వింజం కొండయ్య (ఎమ్మెల్యే), కల్లూరి తిరుపతయ్య, కొప్పల్లి రాజేంద్ర, గుర్రం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బోండా ఉమ పైన కుట్ర

**-వేల్పురి శ్రీనివాస రావు**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు బోండా ఉమ పైన సీఎం జగన్ డైరెక్షన్లో కుట్ర జరుగుతున్నదని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరు శ్రీనివాసరావు ఆరోపించారు.శనివారం భట్టిప్రోలులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథరెడ్డి,విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రానా టాటాలు యాక్షన్ చేయటం సిగ్గుచేటని వేల్పూరి పేర్కొన్నారు.గులక రాయి కేసులో విజయవాడ మాజీ శాసన సభ్యులు బొండా ఉమ మీద తప్పుడు కేసు నమోదు చేయడానికి యాక్షన్ చేయడంలో కోడికత్తి డ్రామా లాంటిదే గులకరాళ్ళు డ్రామా అని శ్రీనివాస రావు పేర్కొన్నారు.జనసేన, టిడిపి,బిజెపి నాయకులు కార్యకర్తల మీద కొన్ని వేల తప్పుడు కేసులు జగన్ డైరెక్షన్ లో పెట్టారని,అదే బాటలో నేడు బొండా ఉమ మీద తప్పుడు కేసులు నమోదు చేయడానికి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తాలిబన్ పాలన కు తొత్తులుగా ఉన్న డిజిపి,విజయవాడ పోలీస్ కమిషనర్,ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు మీద వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నకల కమీషన్ కు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.గతంలో వంగవీటి మోహన రంగా మీద వైఎస్ఆర్ అనేక రకాల కుట్రలు చేసారు.నేడు బొండా ఉమను రాజకీయంగా ఎదుర్కోలేక అదే బాటలో జగన్ కూడా కుట్రలు చేస్తున్నారని శ్రీనివాస రావు విమర్శిం చారు.కాపు ద్రోహి జగన్ ను ఎన్నికలలో ఓడించి,రాష్ట్రం ను కాపాడుకుందామని శ్రీనివాస రావు తెలిపారు. దళితులను హత్యలు చేసి డోర్ డెలివరీ చేయడం,బీసీ కులాల నాయకులు మీద కొన్ని వేల కేసులు పెట్టి,అన్ని వర్గాల ను జగన్ అణచివేస్తున్నారన్నారని పేర్కొన్నారు.

## నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఈనెల 22వ తేదీన నామినేషన్ వేయనున్నానని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి మద్దతు ఇవ్వాలని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు తెలియజేశారు.శనివారం స్థానిక ఆర్యవైశ్యకళ్యాణ మంటపం లో మండల పార్టీ కార్యకర్తల సమావేశంమండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ తేదీన 9:30 గంటల కు వేమూరు లోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద నుంచి ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి వెళ్లడం జరుగుతుందన్నారు.పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు జన్మదిన కేకును పార్టీ నాయకులతో కలిసి ఆనందబాబు కట్ చేశారు. చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, సమావేశంలో జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా, నాయకులు ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,ఎడ్ల జయశీలరావు, గురిగిపూడి గ్రామ సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు, మండలపరిధి లోని జనసేన పార్టీ నాయకులు,కూటమి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మద్దతు కూటమికే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బాపట్ల నియోజకవర్గ టీడీపి,బీజేపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కి మద్ధతు ప్రకటించింది, రానున్న ఎన్నికల్లో నరేంద్ర వర్మ గెలుపే లక్ష్యంగా బీసీ సంక్షేమ సంఘం పని చేస్తుందని, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు ప్రకటించారు, ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేగేశన నరేంద్ర వర్మ లాంటి మంచి వ్యక్తిని గెలుపించుకుంటే అనగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సామాజిక న్యాయం చేస్తామంటోన్న వైసీపీ పాలకులకు అసలు సామాజిక న్యాయం అనే మాటకు అర్థం తెలుసా అని ప్రశ్నించారు. విద్యా, వైద్యం, ఉచితంగా అందివ్వాలని, అలాంటివి లేకుండా, తాయిళాలు ఇచ్చుకుంటూ పోతూ దానిని సంక్షేమమనే పేరు పెట్టడం తగని వైసీపీపై మండిపడ్డారు. పంచయితీల్లో, నిధులేన్ని కారణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ యువజన అధ్యక్షులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి సంబంధించిన విషయం గురించి మాట్లాడటానికెళ్తే మీరు రాంగ్ అడ్రస్ కొచ్చినట్లున్నారని వ్యంగ్యంగా మాట్లాడారని కోన రఘుపతి పై మండిపడ్డారు. ఇదే విషయాన్ని వేగేశన నరేంద్ర వర్మ చాలా సానుకూలంగా స్పందించారని అందరూ కలిస్తేనే సమాజం, కచ్చితంగా బీసీల సంక్షేమానికి అందరూ కలసికట్టుగా పని చేద్దామని నరేంద్ర వర్మ అన్నారని క్రాంతి కుమార్ తెలిపారు. ఇలాంటి మంచి విజన్ ఉన్న వ్యక్తిని గెలుపించుకోవడం కోసం బడుగు,బలహీన, మైనారిటీ వర్గాల ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీలలో పని చేస్తోన్న బీసీ సోదరులు కూడా ఏది మంచో? ఏది చేడో? ఆలోచించి ఓటు విషయానికొచ్చే సరికి నరేంద్ర వర్మ కి గెలిపించుకోవడంలో భాగంగా సైకిల్ గుర్తుకి ఓటేయాలని ప్రజలకు సూచించారు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రధాన రంగాలైన టూరిజం, ఆక్వా, అగ్రికల్చర్ రంగాల్లో ఎలాంటి అభివృద్ధి చేశారో? ఈ అయిదేళ్లలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కోన రఘుపతిని డిమాండ్ చేశారు. మూడు పరిశ్రమలను తెస్తానని హామీలు, వాగ్ధానాలు చేసిన కోన రఘుపతి ఈ విషయంలో ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే బడుగు బలహీన వర్గాల ప్రజలు వైసీపి పాలనలో అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన చెందారు. ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పి తన సేవాగుణంతో ఎంతోమంది నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపిన వేగేశన నరేంద్ర వర్మ ని గెలిపించాలని జిల్లా బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో యాభైశాతం ఉన్న బీసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కచ్చితంగా కృషి చేస్తుందన్నారు. బీసీ లందరికీ సమన్యాయం కల్పిస్తామని ఈ విషయంలో నూటికి నూరుశాతం శక్తివంచన లేకుండా పని చేస్తానని వేగేశన నరేంద్ర వర్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసల హాదారులు అంగలకుదురు నటరాజన్, జిల్లా కార్యదర్శులు ఎన్ ఎస్ పి రాజు, మారం రవికుమార్, బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, బాపట్ల పట్టణ యువజన అధ్యక్షులు ఉప్పలదిన్నె గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం




మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రస్తుతం జరుగుతున్న రోజుల్లో అసలు మానవత్వం అంటే ఏంటో మరిచిపోతు న్నారు. పక్కవారు ఎలా పోతేం మాకేంటి.. మేము బాగుంటే చాలు అన్నట్టు వ్యవహరించేవారే ఎక్కువ.. సాయం అని అడిగితే.. స్వార్థం చూసుకునే వారు పెరుగుతున్న ఇలాంటి రోజుల్లో.. పేదవారికి కష్టం వస్తే చాలు నేనున్నాను అంటూ ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ అభయహస్తం ఇస్తోంది. పలు దఫాలుగా, వివిధ రూపాల్లో పేదవారికి అండగా నిలుస్తోంది.. కొద్దిరోజులుగా శ్రీశైలం వెళ్లే భక్తులతోపాటుగా అడవిలో ఉండే గిరిజనులకు అండగా నిలుస్తూ.. ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తోంది ఈ ట్రస్ట్.. తాజాగా మరోసారి నడకదారిన శ్రీశైలం వెళ్లే భక్తులకు పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణి చేసింది. అలాగే ఆహారం, మజ్జిగ తోపాటు ఇతర అవసరాలను తీర్చింది. ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో ఉన్న ఇస్కాన్ సంస్థతో పలు రకాల సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటోంది. గతంలో శివరాత్రి, ఉగాది సమయాల్లోనూ ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ పలు ఫార్మా కంపెనీల భాగస్వామ్యంలో సహాయ కార్యక్రమాలు నిర్వహించింది. ఇవేకాక అప్పుడప్పుడు గిరిజన తండాల్లో ఉండే నిరుపేదలకు వారం పది రోజులు భోజనానికి సరిపడా బియ్యం, నిత్యావసర వస్తువులు, ప్లేట్లు, గ్లాసులు వంటి తదితర సామగ్రిని అందజేస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు ట్రస్ట్ సభ్యులు. అనాథలు, యాచకులు, మతిస్థిమితంలేని అభాగ్యులు ఎందరికో భోజనం, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేక మంది నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు నోట్ పుస్తకాలు, సంవత్సరానికి సరిపడా స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా ప్రతి విద్యా సంవత్సరం పంపిణీ చేస్తున్నారు. కరోనా సమయంలో లాడ్‌డౌన్ సందర్భంగా వలస కార్మికులు, పేద కుటుంబాల ఆకలిని తీర్చేందుకు తమ వంతుగా ఆహారంతోపాటు శానిటైజర్, మాస్కుల పంపిణి చేసిన విషయం తెలిసిందే.

## ఫ్రీ అండ్ ఫైర్ ఎన్నికలు జరగాలి: స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో



బాపట్ల,మేజర్‌న్యూస్: మే 13 న జరగబోవు అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ ఎం.రవిప్రకాశ్ ఆదేశానుసారం కె. హేమంత్ నాగరాజు, నోడల్ డిప్యూటీ కమిషనర్, నెల్లూరు, జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పర్చూరు, చీరాల, బాపట్ల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ లని ఆకస్మికంగా సందర్శించి ఆయా స్టేషన్ల యొక్క పనితీరును సమీక్షించడమైనది. ఈ సందర్భముగా డిప్యూటీ కమిషనర్ ఆయా స్టేషన్ల పరిధి లో తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి, గ్రామాలలోని అనుమానిత ప్రదేశాలలో చేసిన దాడుల గురించి సమీక్షించి తగు సూచనలు చేశారు. నాన్ డ్యూటి పైడ్ లిక్కర్, నాటుసారాయి, అనధికార మద్యం విక్రయాలు, అక్రమ మద్యం నిల్వల గోడౌన్ ల సమాచారము సేకరించి దాడులు జరుపవలసినదిగాను, నాన్ డ్యూటి పైడ్ లిక్కర్, నాటు సారాయి, అనధికార మద్యం పాత ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయుటకు, వారిపై తగు చర్యలు తీసుకొనవల్సినదిగా, పెండింగ్ వాహనములు, పెండింగ్ కాంట్రా బ్యాండ్ ను త్వరితగతిన డిస్పోసల్ చేయుటకు తగు చర్యలు తీసుకొనవల్సినదిగా ఆయా స్పెషన్ల ఇన్స్పెక్టర్లను ఆదేశించినారు. రాబోవు ఎన్నికల సందర్భముగా మద్యం యొక్క ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరుపుటకు వారి యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వవహించవలసినదిగా ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశము నందు, సంబందిత స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలియాను పరమర్శించిన రాకేష్ వర్మ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి మేకలవారిపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త ఆడే ఏలియాను టీడీపీ పార్టీ యువ నాయకులు రాకేష్ వర్మ శనివారం పరామర్శించారు.ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. అనారోగ్యం నుంచి త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శిద్ధా హనుమంతరావు జన్మదిన వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.గుడిపాడు సమీపంలో గల శ్రీ కృష్ణ సాయి గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యం లో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కృష్ణ సాయి గ్రానైట్స్ ఇండియా ప్రై.లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్ధా హనుమం తరావు 59వ జన్మదిన వేడుకను పురస్కరించుకుని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ మెగా రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 101 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణ సాయి గ్రానైట్ డైరెక్టర్ కె.ఉదయ భాను, యూనిట్ హెడ్ శ్రీరాజా, మేనేజర్ సుబ్రహ్మణ్యం రాజు, కృష్ణ సాయి గ్రానైట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ప్రగతికార్డుల ఆన్లైన్ నమోదు పై సవరణ చేయాలి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యాశాఖ విద్యార్థుల మార్కులు ఆన్లైన్ చేయు విధానంలో ఈ సంవత్సరం కొత్తగా మార్పులు చేసింది. ఈ విధానంలో సంపూర్ణ ప్రగతి కార్డు లో విద్యార్థుల ఎగ్జామ్స్ మార్క్స నమోదు చేయుటలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. పర్సనల్ రిజిష్టర్లో నమోదు చేసే విధానంలో కాకుండా సంపూర్ణ ప్రగతి కార్డు లో 4 ఎఫ్ ఏ, ఎస్ ఏ మళ్ళీ అన్నీ పరీక్షల మార్కులు, సంస్కృతిక కార్యకలాపాల మార్కులు నమోదు చేయవలసివస్తుంది. పాఠశాలల్లో రోల్ ఎక్కువగా వున్నచోట ఈ నమోదుకు చాలా సమయం కేటాయించవలసి వస్తుంది. 23 ఏప్రియల్ లోపల ఈ వివరాలు నమోదు చేయడం సాధ్యమైన పనికాదు అని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) అభిప్రాయపడుతుంది.ఇప్పటికే అన్ని మార్కులు ఆన్లైన్లో నమోదు చేసి వున్నవి. కావున కంప్యూటర్లో ఒక కమాండ్ రూపొందించి ఆటోమెటిక్గా అన్నీ మార్కులు సంపూర్ణ ప్రగతి కార్డు లో పొందుపరచే విధంగా జనరేట్ అయ్యే చర్యలు చేపట్టగలరని కోరారు ఉపాధ్యాయ సంఘాల సమైక్య చైర్మన్ బడుగు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ సిహెచ్ టీవీ సురేష్, ట్రెజరర్ డి ప్రసాదరావు, నాయకులు వినయ్ కుమార్, పిడి సోషలిజం సురేష్, షేక్ సైదా, సిహెచ్ వి కుమారి.

## కూటమి అభ్యర్థి గొట్టిపాటిని కలిసిన జిల్లా భాజపా నేతలు

అద్దంకి, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ నేతలు శనివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. నాగులపాడు రహదారిలోని



కామేపల్లి కళ్యాణ మండపం నందు జరిగిన ఈ సమావేశంలో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. బూత్ స్థాయి కమిటీలలో మూడు పార్టీల నాయకులు సమన్వయం చేసుకొని ఉమ్మడి కూటమి అద్దంకి నియోజకవర్గ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో భాజపా నేతలు పరుచూరి శ్రీనివాసరావు, శ్రీరామ్, కాలేషా వలి, సుబ్రహ్మణ్యం, తదితరులున్నారు

## ప్రజల దీవెనతో నామినేషన్‌వేస్తున్నాను

### - ఇంటూరి నాగేశ్వరరావు

**- ప్రజలతో పాదయాత్రగా వెళ్తాను..ప్రజలకు ఇబ్బంది కల్పించే హడావుడి వద్దు**



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ బాబు ఆశీస్సులతో ఈనెల 23వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్నాను అని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి, కందుకూరు ప్రజల ఇలవేల్పు శ్రీ అంకమ్మ తల్లి దీవెనలు నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనాలు నాకు తోడుగా ఉన్నాయి అని అన్నారు. 23వ తేదీ ఉదయం 10 గంటలకు కందుకూరులోని పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమవు తుందన్నారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు ర్యాలీకి హాజరవుతున్నారన్నారు.

**ప్రజలతో పాదయాత్రగా వెళ్లినామినేషన్ వేస్తా...**

బైకులు, కార్లు, ఇతర వాహనాలు ఏవీ లేకుండా కేవలం పాదయాత్రగానే ప్రజలతో కలిసి వెళ్లి నామినేషన్ వేయడం జరుగుతుంది. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఎలాంటి హడావుడి కార్యక్రమాలు చేయవద్దని అందరినీ కోరుతున్నాను. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చి ఆశీర్వదించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, చీదెళ్ల పిచ్చయ్య, కొత్తూరు సుధాకర్, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, నియోజకవర్గ కమిటీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట సుబ్బారావు, పొడపాటి మహేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ చెరుకూరి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ పారా జనార్ధన్, పట్టణ కమిటీ నాయకులు ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, షేక్ సలాం, ముచ్చు లక్ష్మీరాజ్యం, పులి నాగరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు

కందుకూరు, మేజర్‌న్యూస్: వలేటివారిపాలెం మండలం నలదలపూరు ఎస్సీ కాలనీకి చెందిన పలువురు శనివారం కందుకూరు నియోజకవర్గ



టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బిల్లా అంకమ్మరావు, బిల్లా చిన్నా, బిల్లా కిషోర్, బిల్లా వేణు, దార్ల మనోజ్ ఇంకా పలువురు పార్టీ కండువాలు కప్పుకున్నారు. గ్రామస్తులు కోలా మాల్యాద్రి, బండ్లమూడి వెంకట్రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొనకనమిట్ల మండలంలో వైసీపీకి బిగ్‌షాక్

### - టిడిపి తీర్థంపుచ్చుకున్న 150 కుటుంబాలు







కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బతగిలింది. మండలంలోని నాగంపల్లి గ్రామంలో మాజీ వైస్ ఎంపిపి సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 150 వైసిపి కుటుంబాలు టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వీరికి మాగుంట శ్రీనివాసరెడ్డి,కందుల నారాయణరెడ్డిలు పార్టీ కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు.తమపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి మాగుంట,కందులలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సంధర్భంగా సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు మాగుంట శ్రీనివాసరెడ్డి,కందుల నారాయణరెడ్డిలను గెలిపించుకుంటామన్నారు.కార్యక్రమంలో కందుల విగ్నేష్‌రెడ్డి,మాగుంట నిఖిల్‌రెడ్డి,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి,మండల కన్వీనర్ మోరబోయిన బాబురావుయాదవ్,గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,కందుల రామిరెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య,కుందురు కాశిరెడ్డి,తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అన్ని వర్గాల సంక్షేమం టిడిపితోనే సాధ్యం...**

అన్ని వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయనరెడ్డిలు అన్నారు.శనివారం మండల కేంద్రమైన కొనకనమిట్లలో టిడిపి నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వారు మాట్లాడారు.నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు రావాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలన్నారు.టిడిపి అమలు చేసే సూపర్‌సిక్స్ పథకాలతో రానున్న రోజుల్లో పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతాయన్నరు.

# ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో భారీ చేరికలు

**- ఎమ్మెల్యే సాంబన్న సేవా అభివృద్ధికి ఆయన వైపు పయనం**
**- బొబ్బేపల్లి మాజీ సర్పంచ్ పెంట్యాల, మాజీ ఎంపీటీసీ దానయ్యలు చేరిక**
**- వారితో పాటు మరో 200 కుటుంబాలు టిడిపిలోకి**
**- ఇంకొల్లు, మార్టూరు, దేవరపల్లిల నుంచి పలు కుటుంబాలు చేరిక**
**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి**



మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు వైసీపీ శ్రేణులు జై కొట్టి తెలుగుదేశం పార్టీ తీర్థం పుట్టుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో ఉత్సాహం కనబరుస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి మచ్చలేని నాయకత్వం సేవా కార్యక్రమాలకు ప్రజలంతా ఆయన వెంట నడిచేందుకు కదం తొక్కుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది వైసీపీ శ్రేణులు ఏలూరి సమక్షంలో సైకిల్ ఎక్కేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పర్చూరులో







వైసీపీ శ్రేణులు, నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు ఆ పార్టీని తెలుగుదేశం పార్టీలో చేరుతుండడంతో వైసిపి బెంబేలెత్తిపోతున్నారు. వైసీపీ శ్రేణులను ఎమ్మెల్యే ఏలూరి ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నానంటూ భరోసానిస్తూ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

**మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ...**

బొబ్బేపల్లి మాజీ సర్పంచ్ పెంట్యాల రామారావు, మాజీ ఎంపీటీసీ దుడ్డు దానయ్య ఆధ్వర్యంలో 200 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో దుడ్డు బాలు, ఐ మాల సుబ్బారావు, దొడ్డ రామకృష్ణ, దొడ్డ శ్రీహరి రావు, దొడ్డ శ్రీను, గంగ శేషగిరి, దైత ప్రతాప్, పుల్లగోర కిషోర్, తైదల వెంకట్రావు, పుల్లగోర శేషయ్య, బత్తుల సూరిబాబు, పుల్లగోర ప్రసాద్, తైదల అశోక్,కొందమూరి నాని, కొర్రపాటి ప్రవీణ్, పుల్లగొర శ్యామ్, పట్టేటి వెంకటస్వామి, పుల్లగోర శ్రీకాంత్, పుల్లగొర పెద్ద శేషయ్య, చింతలపూడి ఏసురత్నం, గంగాధర్ సింగరకొండ, ఐలవరపు గంగాధరరావు, దుడ్డు దేవయ్య, పారి దేవదానం, మాలెంపాటి మల్లయ్య, గడ్డం శేషయ్య, వీరితోపాటు మరో 150 కుటుంబాలు పార్టీలో చేరారు.

**మార్టూరు......**

మార్టూరుకు చెందిన రాంనగర్ నేతాజీ నగర్ కు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యేలు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో చెరుకూరి అంజయ్య, నాగండ్ల శ్రీను, నాగండ్ల జనార్ధన్, నాగండ్ల మురళి, మందపాటి పుల్లారావు, మందపాటి వీరాంజనేయులు, నాగండ్ల దుర్గ, నాగండ్ల నాగరాజు, నాగండ్ల వెంకట్రావు , సూరేపల్లి కృష్ణ, నాగండ్ల వెంకటేశ్వర్లు, నాగండ్ల నాగేంద్రబాబు, బండారు వెంకటేష్, దుడ్డు క్రాంతికుమార్, షేక్ నాగూర్, మందపాటి గోపి, గొట్టిపాటి సాల్మన్ రాజు, శానం మోషే, ఐమాల వినోద్ తదితరులున్నారు.

**ఇంకొల్లు........**

ఇంకొల్లుకు చెందిన షేక్ ఫాజియా, షేక్ జుబేదా, షేక్ కరిమ్మ, షేక్ దారియాబి, పసుపులేటి నాగేశ్వరమ్మ, పసుపులేటి శారద, కమ్మిశెట్టి ధనమ్మ, షేక్ మోతి, పసుపులేటి కోటమ్మ, షేక్ షాహేనా, షేక్ నౌషాద్, షేక్ రజియా, షేక్ మస్తాన్, పటాన్ గౌసియా, షేక్ మస్తాన్బి, సయ్యద్ కాసింబి, షేక్ అభిబన్బి, జిడిం జ్యోతి, షేక్ పరివిన్ లు తెలుగుదేశం పార్టీలో చేరారు.

**దేవరపల్లి.....**

తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో దేవరపల్లి గురవయ్య, వంకాయలపాటి కృష్ణుడు, వినుకొండ నాగరాజు, జాగర్లమూడి వీరాంజనేయులు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కుంభ సాంబశివరావు, కుంభ నాగేశ్వరరావు, చెప్పవరపు శ్రీను, గోగులమూడి బాబు, గోగులమూడి సామేలు తదితరులున్నారు.

# నియోజకవర్గ మేనిఫెస్టోతో పాటు సూపర్ సిక్స్ అమలు చేస్తా: నరేంద్రవర్మ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ప్రచారానికి టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుండి విశేష స్పందన లభించింది అడుగడుగునా జనం తమ అభిమాన నేతకు నీరాజనాలు పలికారు, ఆయన ప్రచారానికి, ఊరూ, వాడా ఎదురొచ్చి మరీ స్వాగతం పలికారు. నరేంద్రవర్మ విజయాన్ని కాంక్షిస్తూ మహిళలు స్వచ్ఛందంగా విజయహారతులిచ్చారు. ప్రతి పల్లె పసుపుమయంగా మారిపోయి జాతరను తలపించింది. వర్మ విజయం పక్కా అంటూ ప్రజలు జయ జయ ధ్వానాలు పలికారు జమ్ములపాలెం,చెరువు, జిల్లెలమూడి, మూల పాలెంలో వేగేశన నరేంద్ర వర్మ ప్రచారం విస్తృతంగా సాగింది. కార్యకర్తలను ప్రజలను, అభిమానులను ఉద్దేశించి వేగేశన



చేసిన ప్రసంగాలు చాలా ఉత్తేజ భరితంగా సాగాయి, ప్రధానంగా సాగునీరు, తాగునీరు, మురికి కాలువల ప్రక్షాళన, పంట కాలువల నిర్వహణ, వీధి దీపాలు, దోమల నివారణ విషయంలో గత పాలకులు అనుసరించిన తీరుపై జనం నుండి వచ్చిన అభ్యర్థనల పై ఆయన స్పందిస్తూ వచ్చేది ప్రజా ప్రభుత్వమని ప్రజలందరి జీవితాలను మెరుగు పరచి, సమస్యల్లేని గ్రామాభివృద్ధి, పట్టణాభివృద్ధి సాధించడమే సంకీర్ణ కూటమి ప్రధాన ఉద్దేశ్యమని, నరేంద్రవర్మ ప్రజలకు వివరించారు. లోకల్ మేనిఫెస్టోతో పాటు తెలుగుదేశంపార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో సమూల మార్పులు తెస్తాయన్నారు. అవ్వతాతల కోసం నెలకు నాలుగు వేల రూపాయలను ఒకటో తారీఖుకల్లా లబ్ధిదారుల చేతిలో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. సైకిల్ గుర్తు పై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాల్సిందిగా ప్రజలను వేగేశన నరేంద్ర వర్మ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఒంగోలులోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ వేడుకల్లో జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, సంగా తిరుపతిరావు, జిల్లా అధికార ప్రతినిధి మొఘల్ కాలేషా బేగ్, జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషాబేగ్, జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, సంగా తిరుపతిరావు, నేచర్, బాబు, అనిల్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనను అంతం చేద్దాం

- చంద్రన్న ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం
- సైకిల్ గుర్తుకు ఓటేసి అభ్యర్థులను గెలిపించాలి
- 50వ డివిజన్‌లో పర్యటించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 50వ పరిధిలోని జయప్రకాష్ కాలనీలో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దామచర్లతో పాటు ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఇంటింటా పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, సిరిపురం వెంకట్రావు, రాయపాటి అజయ్ కొఠారి నాగేశ్వరావు, కమ్మ వెంకటేశ్వర్లు, జూటూరి కృష్ణ, పి. వెంకటేశ్వరెడ్డి, బండారు మాధన్, డివిజన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, సోమిశెట్టి శ్రీనివాస్, నిడమానూరి హనుమంతరావు, షేక్ షబీర్, ఏనుగంటి వెంకటేశ్వర్లు, బొల్లినేని వాసు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి

### టిడిపి అభ్యర్థులకు పట్టం కట్టండి

బొద్దులూరిపాలెంలో దామచర్ల, మాగుంట కుటుంబాలు ఎన్నికల ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్:కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇరువురు కుటుంబ సభ్యులు శనివారం పాతపాడు, బొద్దులూరి వారి పాలెంలో ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు శశికళ, చెల్లెళ్లు సుధ, సంధ్య, ప్రణతి, దామచర్ల జనార్దన్ రావు సతీమణి నాగ సత్యలత, వారి అత్తమ్మ సీతకుమారి, దామచర్ల కుమార్తె అనిషా లక్ష్మి, ఆత్మకూరి బ్రహ్మయ్య, పలువురు మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను నెరవేర్చలేని అసమర్థ సిఎం జగన్‌రెడ్డి

నిజాంపట్నం మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్ రివర్స్ పాలన నడుస్తుందని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా 98శాతం హామీలు నెరవేర్చామని జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని రేపల్లె నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. శనివారం మండలంలోని బావాజీ పాలెం పంచాయితీలోని తోటకూర వారి పాలెం, గమనివారిపాలెం, ఆదవాల, బావాజీ పాలెం, గ్రామాలలో ఆయన పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మరొకసారి జగన్ కి అవకాశం ఇస్తే రాష్ట్రం రామణ కాష్టంగా మారుతుందని యువత గత ఐదు సంవత్సరాల నుండి డిగ్రీలు చదువుకుని షాపుల్లో 5 6 వేళకి గుమస్తాగా పనిచేసుకుంటున్నారే తప్ప ప్రభుత్వం ఉద్యోగాలు రాలేదన్నారు. వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తానన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు లక్షలు జాబ్ క్యాలెండర్




ఇస్తానని హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారం చేపట్టాక కనీసం ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా యువతని మోసం చేశారని ఆయన ప్రశ్నించారు. మద్యపానం నిషేధం తర్వాతే ఓటుకు వస్తానని జగన్ లిక్కర్ బ్రాండ్స్‌ను తాకట్టుపెట్టి రాబోయే 30 సంవత్సరాల వరకు మద్య నిషేధం వీలుకాకుండా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరంతా ఆలోచించుకుని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసిన నాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది ఆయన తెలియజేశారు. గ్రామాలలో అనగానికి విశేష స్పందన లభించింది హ్యాట్రిక్ దిశగా పయనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, కేశన రామకృష్ణ, కేశన వాసు, మరకా ముసలయ్య నాయుడు గోపి, షేక్ రబాని, జిలాని, నల్లపాటి ఎల్లయ్య, కొలసాని రాము, తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటాం

టిడిపి విజయానికి సహకరించండి, సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం

ఆత్మీయ సమ్మేళనంలో కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్






కొత్తపట్నం, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే మండలంలోని విభిన్న ప్రతిభావంతులను అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపిపార్టీల ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తపట్నం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో విభిన్న ప్రతిభావంతులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగుల మండల అధ్యక్షులు పురిని నాంచార్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఖాతాలలో డబ్బులు వేయడమే తప్ప అభివృద్ధి జరిగిన మాట శూన్యమన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పుడే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాల నుండి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకపోగా, మూడు రాజధానులు కావాలని ఒకసారి, వివాదం సృష్టించేరే తప్ప రాజధాని విషయంలో శాశ్వత నిర్ణయం తీసుకోలేక పోయారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి కార్యకర్త సైనికుల పాల్గొని పోలింగ్ బూత్ వరకు ఓటర్లను తీసుకుని వచ్చి ఓట్లు వేయించే బాధ్యత తీసుకోవాలని కార్యకర్తలను కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు గీతం సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి మాజీ జడ్పిటిసి మేడ సుబ్బారావు, వికలాంగుల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు నియోజకవర్గ టిడిపి బిసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా పాతగుంట శ్రీధర్

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా పాతగుంట శ్రీధర్ నియమితులైయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. పదవీ రావడంపై శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా దామచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. దామచర్ల గెలుపే లక్ష్యంగా శ్రమిస్తానని పేర్కొన్నారు.



## ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పూషడపు కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని ఉచా వారి పాలెం లో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసి కేకు కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దూళ్ళ సురేష్, ఉపాధ్యక్షులు పృథ్వీ, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, కృష్ణ ప్రసాద్, ఉయ్యూరు శివకృష్ణ, చందు గంగా రత్తయ్య, కాటూరి నాగేశ్వరరావు, పేరం శంకర్ బాబు, నాగుల పున్నారావు, కాటూరి శ్రీహరి, శీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎఫర్ట్ ఆఫీస్ నందు రోటరీ పితామహులైన పాల్ హారీస్ జయంతి సం దర్భంగా రోటరీ సభ్యులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్టూరు పంచాయతి పారిశుద్ధ మహిళా కార్మికులకు 13మందికి కొత్తబట్టలు పంపిణి చేయడం జరిగినది. రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ పాల్ హారిస్ జన్మదినం రోజున నిరుపేదలకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో పారిశుద్ధ కార్మికులను ఎంచుకోవడం జరిగినదని సమాజానికి వారు చేసే సేవలకు మనం ఎంతచేసినా తక్కువేనని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కోటేశ్వరరావు ఇంటూరి ఆంజనేయులు, జాష్టి సాంబశివరావు, కందిమళ్ల రవిబాబు, రావి అంకమ్మ చౌదరి, చెరుకూరి అంజిబాబు, అలపర్తి శ్రీనివాసరావు, కొర్రపాటి వేణుగోపాల్, పెంటేల లక్ష్మణ్, గాలి గంగాధర్, మాదాల సాంబశివరావు, గ్రామ వాసులు కన్నెగంటి శ్రీనివాసరావు, భుజంగం పాల్గొన్నారు.

## గ్రామంలో పోలీస్ మార్షల్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక బస్టాండ్ సెంటర్లో పొదిలి సీఐ ఏ.మల్లికార్జున రావు తర్లుపాడు ఎస్సై వేముల సుధాకర్ కలిసి తర్లుపాడు గ్రామంలో పోలీస్ మార్షల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఏ.మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలు ఉన్నందువలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, హెూటలను ప్రలోభాలకు గురిచేసిన బెదిరింపుకు పాల్పడిన అక్రమ మద్యం డబ్బు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని రాజకీయ నాయకుల ప్రలోభాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని ఏదైనా ఇలాంటి వాటిని ప్రేరేపిస్తే అలాంటి వ్యక్తులను అనుమానితులను సివిజిల్ యాప్ ద్వారా సామాన్యుడు సైతం ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన ను తరిమికొట్టండి: మాజీమంత్రి నక్కా





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కృషి చేయాలని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. భట్టిప్రోలు మండలంలోని పల్లికోన ఆళ్ళమూడి రాచూరు గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి దేశం మొత్తం వేళ్ళు నుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో పేకలించివేసినది ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అని ఆనందబాబు అన్నారు.ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్నారని,రాష్ట్రంలో ఎక్కడ మత ఘర్షణలు గానీ,రాజకీయ కక్షలు గాని లేకుండా పాలన చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.అటువంటి రాష్ట్రంలో నేడు దుర్మార్గమైనటువంటి పరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని మత్తులో ఉంచి,యువత జీవితాలతో ఆడుకుంటున్నటువంటి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి తెలియ చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా రాష్ట్రాన్ని బాగు చేసుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతిన చేయవలసిన అవసరం ఉందన్నారు.తెలుగుదేశం పార్టీతో కలిసి వస్తున్న బిజెపి, జనసేన నాయకులతో కలిసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకొని,ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మనందరం కంకణ బద్ధులై పనిచేయాలన్నారు. అప్పుల రాష్ట్రంలో యువతకు ప్రోత్సాహకాలు లేవని,రోడ్లన్నీ అద్వాన్న పరిస్థితిలో ఉన్నాయని,రాష్ట్రం మొత్తం డ్రగ్స్ తో నిండి ఉన్నదని ఆయన ఎద్దేవ చేశారు.మూడు గ్రామాలలో,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుప్రజలు ఆనంద బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కోనేటిపురం గ్రామం వద్ద నుండి బైక్ ర్యాలీతో భారీ ఊరేగింపు నిర్వహించి నాయకులను పల్లికొన కు తీసుకువెళ్లారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా మూడు గ్రామాలలో భారీ కేకులను కట్ చేసి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మండల పార్టీ కన్వీనర్ వాకా శేషుబాబు,మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్, మాజీ సర్పంచులు మండవ రామకోటేశ్వరరావు, రాయన ప్రసాదరావు,బట్టు మల్లికార్జునరావు,యడ్ల జయశీలరావు, కనపర్తి సుందరరావు, మాజీ మండల పార్టీ కన్వీనర్ ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,జనసేన పార్టీ నాయకులు య ర్రంశెట్టి శ్రీనివాసరావు,టిడిపి నాయకులు జంగం శ్యాంసన్,ఇబ్రహీ బెగ్,ఇర్ఫాన్ బేగ్,ఆ దిన బసవపున్నయ్య, రాజులపాటి వెంకటేశ్వరరావు, వేపూరి శ్రీనివాసరావు,రాయన ప్రసాద రావు,లాయర్ మద్ద చిన్న నాంచారయ్య,మండవ రామ కోటేశ్వరావు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావూరి ప్రసాద్, కొల్లాటి కుమారస్వామి, తాండవ,సుబ్బు,లంక మురళి,డొక్కు శ్రీనివాసరావులు, వేల్పూరి వెంకట్రావు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 22 తేదీన నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఈనెల 22వ తేదీన నామినేషన్ వేయనున్నానని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలోతరలివచ్చి మద్దతు ఇవ్వాలని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు తెలియజేశారు. శనివారం కొల్లూరు ది ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ లో కొల్లూరు మండల తెలుగుదేశం, జనసేన పార్టీ లకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ తేదీన 9:30 గంటలకు వేమూరు లోని ఎన్టీఆర్ పుర వేదిక వద్ద నుంచి ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి వెళ్లడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాల ని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన కేకును పార్టీ నాయకులతో కలిసి ఆనందబాబు కట్ చేశారు.చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈసమా వేశంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊస రాజేష్ , కొల్లూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బొందలపాటి చలమయ్య కొల్లూరు మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్ర నామినేషన్‌కు వేలాది మంది రావాలి: విజయ భాస్కర్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 24వ తేదీ కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శివారెడ్డి నామినేషన్ వేస్తున్నారని ఆరోజు వెలిగండ్ల మండలం నుంచి వేలాది మంది తరలిరావాలని మాజీ మండల సింగల్ విండో డైరెక్టర్ మండల తెలుగుదేశం నాయకులు కొటాలపల్లి వాస్తవ్యులు కొండు విజయ భాస్కర్ రెడ్డి కోరారు. శనివారం నాడు స్థానిక వెలిగండ్ల పత్రిక విలేకరుల సమావేశం మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలో కనీసం 500 మందికి తగ్గకుండా వేలాదిమంది రావాలని గతంలో నామినేషన్ వేసిన వారి కంటే కనివిని ఎరుగని రీతిలో భారీగా హాజరు కావాలని ఆయన అన్నారు. కనిగిరిని అభివృద్ధి చేయాలంటే తెలుగుదేశం అభ్యర్థి గెలవాలని గతంలో ఉగ్ర నరసింహ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి కనిగిరి కనిగిరికి ఎంతో అభివృద్ధి చెంది చేశారని ఆయన ప్రతి ఒక్కరికి సహాయం చేసిన వాడని కనిగిరి అభివృద్ధి చెందాలంటే నిజమైన నాయకుడు ఉగ్ర నరసింహ రెడ్డి అని అన్నారు. గతంలో పాలేటి రిజర్వాయర్, రాళ్లపల్లి బ్రిడ్జి, అలవలపాడు బ్రిడ్జి, గన్నవరం బ్రిడ్జి ఆయన కృషి చేశారు. వెలిగండ్ల మండలంలో ఎన్నో రోడ్లను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకు ఒక్కటికే దక్కినది ఆయన నామినేషన్‌కు 10వేల మందికి తగ్గకుండా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీడీపీలోకి వలసల వెల్లువ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కోటమీ అభ్యర్థి డా. డాక్టర్: గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లో మండలంలోని దోసకాయల పాడు గ్రామంలోని 30 కుటుంబాలు చేరారు. బందలకుంట కోటయ్య (5వ వార్డు నెంబర్), బందలకుంట రాంబాబు (రేషన్ షాప్ డీలర్), యాచవరపు చిన్న కోటేశ్వరరావు, ఆవుల నాగప్రసన్న, కూటాల రామజనేయులు, మాచవరపు. చిన్న కోటేశ్వరరావు, మాచవరపు ఇజ్రాఏలు, మాచవరపు బాలకొటేష్, ఏలూరి వెంకట్రావు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండలం లోని టిడిపి నాయకులు అందరు పాల్గొ న్నారు.

## ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్డీయే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డా. ఉగ్ర ఆదేశాల మేరకు మండలం లోని వెలిగండ్ల పంచాయతీలోని వెలిగండ్ల గ్రామంలో నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం వస్తే చంద్రబాబు అమలు చేసే సంక్షేమ పథకాలు-ఇక్కడ ఉగ్ర చేసే అభివృద్ధి గురించి డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు వివరించి వచ్చే మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి వేయించి అసెంబ్లీ అభ్యర్థి డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఇరువురుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ నాయకులతో కలిసి మండల టీడీపీ నాయకులు పాల్గొనటం జరిగింది.

## లుదియమ్మకు మంజు భార్గవి ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇమ్మడి చెరువు పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన జుటికే లుదియమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి, బీసీ నాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనార్ధనస్వామి బ్రహ్మోత్సవాలు

కర్లపాలెం ,మేజర్ న్యూస్ .కర్లపాలెం అగ్రహారం లోని శ్రీ బునీళా సమేత జనార్ధనస్వామి వారి కల్యాణ మహోత్సవం లో భాగంగా రెండవ రోజు నిత్యహెూమం ,బలిహారణ సాయంత్రం శేషవాహనం పై స్వామి వారిని గ్రామోత్సవం,రాత్రి అధ్యాత్మికోపన్యాసం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనుబాబు, వెంకటరామరాజు,హరినాథరాజు, పెనుమెత్స బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.



# పండగలా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసిన పువ్వాడి, కోటపాటి, బొల్లా, యారవ




పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి మండల నాయకులు యారవ శ్రీనివాసులు జన్మదిన వేడుకల కేక్ కట్ చేశారు. భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఒక గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ సైబరాబాద్ వంటివి నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు( బెంగళూరు), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, డోలా శేషాద్రి, మన్నం రమణయ్య, ఆకుపాటి వెంకటేష్, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, డీవి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, ఆవుల రమణమ్మ, దేవరపు మాల్యాద్రి, గల్లా చెన్నయ్య, తిరివీది చంద్రశేఖర్, దయండే శివశంకర్, పోక వినోద్, పాలపర్తి వెంకటేశ్వర్లు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### - టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో నష్టపోయిన ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ కార్యాలయాన్ని ఐఆర్ఎస్ ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో 112-గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం సాతే సందీప్ ప్రదీప్ రావు, ఐ.ఆర్.ఎస్ ఎన్నికల వ్యయ పరిశీలకులు శనివారం గిద్దలూరు వారి రిటర్నింగ్ కార్యాలయంను సందర్శించి, నామినేషన్ స్వీకరణ కొరకు చేయబడిన ఏర్పాట్లు, వ్యయ వివరాలు పరిశీలించుట జరిగినది. ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు, జిల్లా ఎన్నికల అధికారిచే నియమించబడిన అన్ని టీమ్ పనితీరు సజావుగా ఉన్నాయని, ఎన్నికల అభ్యర్థుల వ్యయ వివరాలకు సంబంధించిన సదరు రికార్డులను కార్యాలయంలో పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.

## త్రిముఖదుర్గాంబకు కదిరి కుటుంబ సభ్యులు వెండికిరీటం, నగలు బహూకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం కాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు నగరేశ్వరస్వామిలను దర్శించుకుని పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా త్రిముఖ దుర్గాంబ అమ్మవారికి కదిరిబాబురావు కుటుంబసభ్యులు సుమారు 1,25,000 రూపాయల విలువగల వెండికిరీటం, మూడు బంగారు ముక్కుపుడకలు దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధురమణారెడ్డికి అందజేయగా అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలమాలలతో నిమ్మకాయల దండలతో అలంకరణ చేసి కదిరి ప్రకాశరావు, కుసుమ దంపతులు అందజేసిన వెండికిరీటం, సుంకర వెంకటాద్రి, సుజన దంపతులు బహుకరించిన మూడు ముక్కు పుడకలు ధరింప జేసి అర్చకులు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం చైర్మన్ సిద్దు రమణారెడ్డి అధ్వర్యంలో అర్చకుల బృందం కదిరిబాబురావు కుటుంబసభ్యులను వేదమంత్రాలతో దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి వెండికిరీటం బంగారు ముక్కు పుడకలు అందజేసిన కదిరి బాబురావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సిద్దు రమణారెడ్డి, కదిరి ప్రకాశరావు కుసుమ దంపతులు, కదిరిరాణి, కదిరి వసంత, సుంకర సుజన, అల్లు తనూజ, కదిరి నితీష్, కదిరి రాజేష్, రమ్య దంపతులు, అల్లు వెంకట్, కదిరి రమణయ్య, బి.వి.సుబ్బారెడ్డి, అర్చకులు, దేవస్థానం సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.





## కొట్టాలపల్లిలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలోని కొట్టాల పల్లి గ్రామంలో ప్రతి గడప గడపకి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, ఇక్కడ ఉగ్ర చేసే అభివృద్ధి గురించి ప్రజలకు వివరంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొండూ విజయ భాస్కర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి కొండూ శ్రీనివాసులు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి పెద్దిరెడ్డి, మరపగుంట్ల మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఎక్కంటి మాలకొండా రెడ్డి, కేలం చంద్ర శేఖర్ రెడ్డి, కొండూ వెంకటేశ్వర్లు, మాల్యాద్రి రెడ్డి, భూమిరెడ్డి క్రిష్టయ్య, కొండూ రమణయ్య, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులుగా ఇద్దరు అభ్యర్థులు ఎన్నికల అధికారి నాగజ్యోతికి ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. 112 - గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి ఆఫీస్ నందు శనివారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా బాలసాని మాల్యాద్రి రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొప్పుల నరసింహులు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు.

## చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఎన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి సెక్రెటరీ అడక స్వాములు, మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, తేళ్ళ మనోజ్ కుమార్, మండవ జయంత్ బాబు, యడ్లపల్లి రాంబ్రహ్మం, మండవ గోపి, నరసింహారావు, ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, టిఎన్ఎస్ఎఫ్ గొల్లపూడి శ్రీనివాసరావు, అడుసమల్లి ఉపేంద్ర, నల్లూరి గోపి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ పందెం ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆదర్శ బీఈడీ కాలేజి సమీపంలో గల ఆంజనేయస్వామి గుడి దగ్గర బండ పందెం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ భర్త నాసరి శ్రీనివా సులు, 9వ వార్డు కౌన్సిలర్ భర్త ముద్దర్ల శ్రీనివాసులు, ఎలిశెట్టి వెంకటప్ప, కాశి నాయక్, కమలపాటి వెంకటేశ్వర్లు, లింగమయ్య, పోతుగంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కదిరి పార్ధసారధిని కలిసిన బిటిఏ నాయకులు



సియస్‌పురం, మేజర్‌న్యూస్: కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధిని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రనాయకులు యల్.ఆంథోని ఆధ్వర్యంలో పలువురు కలిశారు. శనివారం శీలంవారిపల్లెలోని కెబిఆర్ కళాశాలలో మర్యాద పూర్వకంగా పార్థసారథిని కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వ్యవసాయ ఉద్యానవన కళాశాలలు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో మంచిగుర్తింపు తీసుకురావడంలో కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యల్.ప్రసాద్, యాక్ ప్రకాష్, డేవిడ్, ఆనందరావు, ఎలీషా, వ్యవసాయ కళాశాల డీన్ సున్నా త్రిమూర్తులు, డి.మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఆఖరి రోజు ముగింపు కార్యక్రమమును టంగుటూరు అగ్నిమాపక కేంద్రంలోనే సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భాష్యం స్కూల్ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆహ్వానించాము వారికి అగ్నిమాపక కేంద్రము నందు స్టాల్ రూపములో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాలను వారికి చూపించి అవి పనిచేయు విధానంను తెలియచేశారు. అవి జనరల్ ఎక్విప్మెంట్, ఫైర్ ఎక్విప్‌మెంట్, రిస్క్యూ ఎక్విప్‌మెంట్ వాటిని వారికి చూయించి వాటి పనితీరును వివరించాము. ( ఫైర్ సర్వీస్ విశేషాలను, ఫైర్ ఆవశ్యకతను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది బంగారు బాబు, సీనియర్ డ్రైవర్ ఆపరేటర్, పాల్ బర్నబ, లీడింగ్ ఫైర్ మెన్, వెంకటేశ్వర్లు డ్రైవర్ ఆపరేటర్, నాగేశ్వరరావు ఫైర్ మెన్ పాల్గొన్నారు.

# టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం న్యాయం జరుగుతుందని టిడిపి ఉమ్మడి అభ్యరు లను గెలిపించాలని మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అన్నారు. టీడీపీ అధిస్థానం పిలువుమేరకు ప్రజాసంక్షేమ ఆర్థికాభివృద్ధికి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య,ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలో ఉమ్మడి నాయకులు విస్తృతప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలైన తల్లికివందనం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం, ప్రతి మహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగభృతి ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుచేసి ఆర్థికంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీని వాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(వెంకీ), క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, మాజీ ఎంపిపి టిపి.అల్లూరయ్య, జి.వెంకటరామరాజు, నన్నసాని వరలక్ష్మయ్య యాదవ్, దేవేండ్ల తిరపతయ్య, కె.యేసురత్నం, టి.గోపి, యన్.వెంకటనారాయణ, వై.నారాయణరెడ్డి, సమ్మెన తిరపతయ్య, రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, ఉల్లిపాయల తిరపతయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వేసవి ఎండలు.... తస్మాత్ జాగ్రత్త..!

### - వైద్యాధికారి డాక్టర్ మహబూబ్ షరీఫ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వేసవి ఎండలకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గిద్దలూరు అర్బన్ వైద్యాధికారి డాక్టర్. మహబూబ్ షరీఫ్ అన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవిలో వచ్చే వ్యాధులు, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మీడియాకు వివరించారు వేసవిలో సాధారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ వ్యాధులు వస్తాయని, సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతకం అవుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారిలో నీటి శాతం తగ్గి, శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుందన్నారు. దీంతో గుండె, రక్తనాళాలు, కిడ్నీలు దెబ్బ తింటాయన్నారు. శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లడంతో మనిషి నిరసించి జ్వరము, వాంతులు, విరోచనాలు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడలోకి తీసుకువెళ్లాలన్నారు. బట్టలు వదులు చేసి చల్లటి నీటితో శరీరాన్ని తుడిచి శరీర ఉష్ణోగ్రతలు తగ్గేలా చేయాలని, సమస్య తీవ్రతను బట్టి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. గర్భిణీ మహిళలు, పిల్లలు, వృద్ధులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు ఎండకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని నీరసంగా ఉంటే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలన్నారు. ఇంటిలోనే కాచి చల్లార్చిన లీటర్ నీటిలో అర స్పూన్ సాల్ట్, ఆరు స్పూన్ల షుగర్ వేసి ఓఆర్ఎస్‌ను తయారు చేసుకొని నీరసంగా ఉన్నప్పుడు తీసుకోవచ్చన్నారు. వేపుడు పదార్థాలు టీ, కాఫీ, జంక్ ఫుడ్స్, ఆల్కహాల్ తగ్గించాలన్నారు. పిల్లలకు మెత్తని నూలు దుస్తులు వేసి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇవ్వాలన్నారు. పుచ్చకాయ, కొబ్బరి బొండం, తాటి ముంజలు, కీర దోస వంటివి నీటి శాతం పెంచి అధిక లవణాలను శరీరానికి అందిస్తాయన్నారు. ఎండలోకి వెళ్ళేటప్పుడు తలకు టోపీలు ధరించి, నల్ల దుస్తులకు దూరంగా ఉండాలన్నారు వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఏరియా ప్రభుత్వ వైద్యశాలలలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహబూబ్ షరీఫ్ ప్రజలకు తెలిపారు.



## కరణం వెంకటేష్‌కు భారీగా జనాధరణ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకు రోజు రోజుకు జనాధరణ పెరుగుతుంది. మండలంలోని వాడరేవు పంచాయితీ పరిధిలోని పెద్ద బర్ప గ్రామ వాసులు శనివారం కరణం వెంకటేష్‌బాబును కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు



కరణం వెంకటేష్‌బాబుకు పూర్తిగా మద్దుతు తెలుపు కుంటున్నామని అన్నారు. తనకు మద్దతు తెలిపిన పెద్దబర్ప కాలనీ వాసులకు కరణం వెంకటేష్‌బాబు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెల్లూరి నూకరాజు, శ్రీను, పిక్కి సత్యరావు, పేర్ల తాతారావు, పిక్కి నాని, సూరాడ దేవుడు, రమణ, ఎరిపిల్లి రాజు, చాపల యేసు, కృపారావు, ఇజ్రాయేలు, దేవుడు, ఓసుపెల్లి తోటయ్య, మెరుగు కోదండ, ధోని సింగరాజు, పోరాడ పోలయ్య, కోడా సత్యభామ, రాము, అప్పారావు, చల్లారి అప్పలరాజు, రాజా కుమారి, సూరాడ ఏడుకొండలు, ధనరాజు, జగ్గ, గోపి, చక్రవర్తి, శ్రీను, గోపిరాజు, ననూక్, వెంకటేష్, తాతాజి, శాలెంరాజు, తిరుమల, సాయి, మురళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు అద్దంకి పట్టణంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పోతురాజు గండి వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ వేడుకలలో ముందుగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ముందు చూపుతో పాలన సాగించే నాయకులు చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్ట్రం ఉన్న ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమిలోని మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించు కుందామని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కంపా రజిని, కొనిజేటి విజయలక్ష్మి, అంకం తేజస్విని, జాహీరా, నాగినేని రామకృష్ణ, గార్లపాటి శ్రీనివాసరావు, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, కాకాని అశోక్, మోహిద్దిన్, మాగులూరి గోపాలకృష్ణ, దామా సురేంద్ర, పూనూరి నరేంద్ర, నర్రావుల కొండలు, చుండూరి మురళి సుధాకర్, ధర్మవరపు నాగేశ్వరరావు, బచ్చల వాసు, యర్రాకుల రామాంజనేయులు,అంకం నాగరాజు, కసా పుల్లయ్య, వలి, ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని మక్కిన వారిపాలెం గ్రామానికి చెందిన జాగర్లమూడి శ్రీనివాసరావు రామ తులసమ్మ కుమారుడు కోటేశ్వరరావు వివాహానికి హాజరై నూతన వధూవరులను స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు



## మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మరో సారి ఫ్యాన్ ప్రభంజనం సృష్టిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. స్థానిక నెహ్రూ కూరగాయల మార్కెట్ మరియు ఫ్రూట్ మార్కెట్, నల్లగాంధీ బొమ్మ సెంటర్ తదితర ప్రాంతాలలో శనివారం ఇంటింటి పర్యటన నిర్వహించారు. ముందుగా వేణుగోపాల స్వామి గుడి, మహాలక్ష్మి అమ్మవారి దేవాలయాలలో కరణం వెంకటేష్ బాబు నాయకులతో కలిసి ప్రత్యేక



పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థింగా నందిటం సురేష్‌ను, సీఎంగా వైయస్ జగన్మోహనరెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రం లో ప్రస్తుతమున్న పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డి మరోసారి పాలన చేపట్టాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోంద్రు బాబ్జి, జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, వాసిమల్ల బ్రదర్స్, బొనిగల అమృత రావు, కలవకూరి యానాదిరావు, హచ్ రమేష్, గోలి జగదీష్, గోలి గంగాధర్, మల్లెల లలితారాజశేఖర్, చిలుకోటి శ్రీనివాసరావు, తలకాయల సుధీర్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, జంగా ప్రేమ్‌కుమార్, కట్టా చంద్ర, పిడతల అభిషేక్, కోంద్రు ప్రతాప్, తొట్టెంపూడి ఇనయ్య, దాసరి స్వాములు, బొనిగల ప్రశాంత్, జవ్వ శ్రీను, దండమూడి గోపి, శివయ్య, శ్రీనివాసరెడ్డి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా మామకు ఒక్క అవకాశం ఇవ్వండి

### - ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన అన్నా అనూష

పొదిలి,మేజర్‌న్యూస్:తమ మామ గిద్దలూరు ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబుకు నియోజకవర్గ ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా కోరారు.తమ మామ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ శనివారం అన్నా అనూష విశ్వనాథపురంలోని బ్యాంక్‌కాలనీ,నిర్మలా కాన్వెంట్ లైన్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎథావిధిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోమారు అధికారంలోకి రావాలన్నారు.తన మామ అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.అన్నా రాంబాబు గెలుపు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మలుపని చెప్పారు.కార్యక్రమంలో నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా లక్ష్మి సింధూరి,తాతా



హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి,దేవిరెడ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,ఎం శ్రావణి,పుష్ప,ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించిన పోలీసులు

పొదిలి,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలతో పాటు పట్టణంలో సిఐ డి మల్లికార్జునరావు,ఎస్ఐ జి కోటయ్య ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.ఈ సంధర్భంగా సిఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్య ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజలు నిర్భయంగా,స్వేచ్ఛా వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల సంధర్భంగా గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## నవరత్నాలు పేరుతో రాష్ట్రాన్ని మోసం చేసిన జగన్ రెడ్డి

### ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పిలుపు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: నవరత్నాలు పేరుతో కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరుతో రాష్ట్ర ప్రజలను జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన కల్లబుల్లి మాటలకు కాలం చెల్లిందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ విమర్శించారు మండలం లోని తంగేడుమల్లి గ్రామంలో టిడిపి ప్రకటించిన సూపర్ శిక్ష పథకాల గురించి మేనిఫెస్టో గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు గ్రామంలోని ప్రజలు హర్షవర్ధన్ కు బ్రహ్మరథం పట్టారు అధికారంలోనికి రాగానే 2,30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రతి ఏటా జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగులను నట్టేట ముంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఆయన అన్నారు మే 13వ తేదీ సార్వత్రిక ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్ పోటీ చేస్తున్నారని భారీ మెజార్టీతో టిడిపి ప్రభుత్వాన్ని గొట్టిపాటి రవికుమార్ను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు సీనియర్ నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి ధూపాటి ఏసోబు మాదల సుబ్బారావు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ , స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అద్దంకిలో మూడు పార్టీలు మూడు నామినేషన్ పత్రాల దాఖలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకిలో శనివారం మూడు పార్టీల తరపున ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున అడుసు మల్లి కిషోర్ బాబు, బిఎస్పి తరపున మందా జోసఫ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున గుమ్మా సాంబశివరావు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి టీవీ సునీల్ కు అందించారు. నామినేషన్ పత్రాలు అందించిన అనంతరం అభ్యర్థుల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి టివి సునీల్ ప్రమాణం చేయించారు. శుక్రవారం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ రెండు సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా శనివారం జరిగిన నామినేషన్లతో కలిపి మొత్తం నాలుగు పార్టీలు నలుగురు అభ్యర్థులు ఐదు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.



## కోలాహలంగా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపికూటమి అభ్యర్థి ఇంటూరినాగేశ్వరరావు ఆద్వర్యంలో వందలమంది నేతలు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో కోలాహలంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. చంద్రబాబు నాయుడు సుఖసంతోషాలతో,



ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలని మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని, దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచేలా రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగించాలని నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నియోజవర్గ బిజెపి అధ్యక్షులు ఘట్టమనేని హరిబాబు, టిడిపి సీనియర్ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### ఉప్పలపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యపడు తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు తనే సాధ్యపడుతుందని, రాష్ట్రంలో సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేసి సమసమాజాన్ని స్థాపించాలన్నదే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అన్నారు. గత ఎన్నికలకు ముందు అనేక మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లలో ప్రజలపై అనేక భారాలు మోపుతూ ఇబ్బందులకు గురిచేసిందన్నారు. రోడ్లపై ఎక్కడ తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పలపాడు గ్రామంలో 15.56 కోట్ల వ్యయంతో మంజూరు చేయించి నూతనంగా నిర్మింపదలచిన ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి ఐదు సంవత్సరాల పూర్తయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. తెదేపా వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని, ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న తాగునటి వ్యదలు శాశ్వతంగా తొలగిపోవాలనే తలంపుతో నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రైతులందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలన్నదే తిదేపా ప్రభుత్వ లక్ష్యం అని, నాడు రైతుల సంక్షేమానికి రైతు రుణమాఫీ, రైతు రధాలు, వ్యవసాయ పనిముట్లు,సోలార్ పంపుసెట్లు, రైతు క్షేత్రాలు, అన్నదాత సుఖీభవ లాంటి ఎన్నో పథకాలు అందించి రైతన్నకు దన్నుగా నిలిచారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం పూర్తిచేసి రైతులకు అంకితం చేస్తానన్నారు. రహదారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అరాచకపాలన పోవాలని, రాష్ట్రానికి మంచి రోజులు రావాలని, తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారని మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కృష్ణ ప్రసాద్ ను ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 23 న ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్

- వేలాదిగా తరలిరావాలని నేతల పిలుపు
- జనసమీకరణ, ఏర్పాట్లపై చర్చించిన ఇంటూరి నాగేశ్వరరావు
- బైక్ ర్యాలీలు నిర్వహించ వద్దు-నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపి, జనసేన, బిజెపి బలపరిచిన తెలుగుదేశం కూటమి కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు ఈనెల 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమీకరణపై నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలతో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు కందుకూరులోని పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ అక్కడి నుంచి పామూరు బస్టాండ్, ఎన్టీఆర్ విగ్రహం, అంకమ్మగుడి, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరుగుతుందన్నారు. అయితే ర్యాలీలో బైక్ లు ఎక్కడ ఉపయోగించవద్దని యువతకు సూచించారు. కేవలం ప్రజలందరితో నడుచుకుంటూనే వెళ్లి నామినేషన్ వేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అందుకు సహకరించాలని నాగేశ్వరరావు కోరారు. కందుకూరు పట్టణంతోపాటు వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల నేతలకు సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల విసుగు చెందిన ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకు తెలుగుదేశం కూటమికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంలో తటస్తులను తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికేలా ఒప్పించాలని సూచించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని పాత నేతలు, కొత్తవారిని కలుపుకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని నాగేశ్వరరావు కోరారు. సమావేశంలో నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు ఘట్టమనేని హరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, నియోజకవర్గ కమిటీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట సుబ్బారావు, పొడపాటి మహేష్, పట్టణ కమిటీ నాయకులు ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, షేక్ సలాం, కల్లూరి శైలజ, పులి నాగరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.





## ఇంటూరి నాగేశ్వరరావు గారిని కలిసిన బిజెపి నేతలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ను భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కలసిన నేతలు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈనెల 23వ తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి రావాలని నాగేశ్వరరావు వారిని ఆహ్వానించారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చేవూరి వినయ్ నారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కో-కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, కందుకూరు పట్టణ అధ్యక్షులు వరప్రసాద్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం తదితరులు నాగేశ్వరరావును కలిశారు.



## మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో ఇంటూరి భేటీ

కందుకూరు, మేజర్‌న్యూస్: మాజీ శాసనసభ్యులు పోతుల రామారావును కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈనెల 23వ తేదీ జరిగే తన నామినేషన్ కార్యక్రమానికి హాజరుకావాలని రామారావును ఆహ్వానించారు. అందుకు సానుకూలంగా స్పందించిన రామారావు రాబోయే ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలు, ఇతర విషయాలపై కొన్ని సూచనలు, సలహాలు చేశారు.







# రామరాజ్యాన్ని గెలిపిద్దాం



**మొదటి పేజీ తరువాయి** ప్రతి అవ్వను, తాతను, అక్కను, చెల్లెను, యువతీ యువకులను అడిగిన చెబుతారన్నారు. నెలలోపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుల్లా పనిచేసి గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను, అక్రమాలను, దౌర్జన్యాలను, వివరించి రామరాజ్యాన్ని తలపించే తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం అన్నారు. ఎవరు ఎలాంటి రాగద్వేషాలకు లోనుకాకుండా స్నేహపూర్వకంగా అందరు కలిసిమెలిసి వచ్చే నెల మే 13న తమ సత్తా ఏంటో చాటాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంతోనే మార్కాపురం జిల్లా అవుతుందని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని వారన్నారు. తెలుగుదేశం తోనే పశ్చిమ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాడన్నారు. రాష్ట్రం అప్పులు ఊబిలో మునిగిపోయిందన్నారు. ఈ భారాన్ని ప్రజలపై మోపడం తప్ప మరిఏమి లేదన్నారు. రాష్ట్రంపై వచ్చిన ఆదాయాన్ని దోచుకుని దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు, రోడ్లు లేవు, ప్రాజెక్టులు, యువకులకు ఉపాధి లేదు, వలస కూలీల ను ఆదుకున్నది లేదు, రైతులు పండించినపంటలకు గిట్టుబాటు ధరలు లేవు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, ఉద్యోగస్తులకు సమయానికి జీతాలు లేవు, అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారనివారన్నారు. ఈ సమస్యలన్నింటిని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి తాయలాలకు లోబడకుండా మీ పవిత్రమైన ఓటును మీకోసం కాలికి బలపం కట్టుకొని అహర్నిశలు పనిచేసే నాయకులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగన్నాథపురం, తుమ్మలచెరువు, తర్లుపాడు, నాగేళ్ల ముడుపు గ్రామాల నుండి సుమారు 100 కుటుంబాలు ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలో చేరారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్‌ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మాజీ ఎంపిటీసీ పుచ్చ నూతల గోపీనాథ్ చౌదరి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపత్ రెడ్డి, మాజీ మండల సింగల్ విండో అధ్యక్షుడు తిప్పి రెడ్డి వెలుగొండ రెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, మాజీ ఎంపిటిసి ఇడుపుల వెంకటరెడ్డి,కాశి రాంసింగ్, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు ఎం వెంకటనారాయణ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌతకట్ల సుబ్బయ్య యాదవ్, కుందూరు చిన్నకాశిరెడ్డి,ఈర్లపెద్ద కాశయ్య, ఈర్ల వెంకటయ్య, కాలంగి పెద్ద శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, రోశప్ప నాయుడు, జి నరసింహులు, టీ చలమారెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపిలోకి 20 డివిజన్ వైసిపి నేతలు

### దామచర్ల సమక్షంలో 35 కుటుంబాలు పార్టీ తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 20వ డివిజన్‌కు చెందిన వైసిపి నేతలు, కార్యకర్తలు టిడిపిలోకి చేరారు. రాజమాత టవర్స్ నందు వైసీపీ నాయకులు సామి వెంకట సుబ్బారావులతో పాటు 35 కుటుంబాలు ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోయపాటి హరిబాబు, ఆర్యవైశ్య నాయకులు, నగర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రన్న సారథ్యంలో పని చేయడం అదృష్టం




ఒంగోలు, మేజర్‌న్యూస్: చంద్రన్నతో కలిసి పని చేయడం మనందరి అదృష్టమని, ప్రజా నాయ కుడికి మళ్లీ పట్టం కట్టాల్సిన అవసరం మనందరిపై ఉందని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నగరంలోని 34వ డివిజన్ నందు డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశం లో ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ముందుగా డివిజన్ పార్టీ కార్యాలయంలో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కట్

**ప్రజా నాయకుడికి మళ్లీ పట్టం కట్టాలి**

**అఖండ మెజార్టీతో అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలి**

**34వ డివిజన్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకల్లో దామచర్ల**

చేసి అందరికి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దామచర్ల మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజకాభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ప్రజా నాయకుని అడుగు జాడల్లో నడవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీ యతకు అత్యతం ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు నాయుడు లాంటి నాయకునితో పని చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని, గెలిపించుకుని గౌరవసభలో మళ్లీ ముఖ్య మంత్రిగా కూర్చోబెట్టే బాధ్యత మన అందరం తీసుకొని పనిచేయాలని సందర్భంగా నాయ కులకి, కార్యకర్తలకి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజేపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, అజయ్, టిడిపి నాయకులు మంత్రి శ్రీను, సూర్య ప్రకాశ్‌రెడ్డి, దాయినేని ధర్మ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కేకు కట్ చేసిన ఉగ్ర, మాగుంట రాఘవరెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను శనివారం టీడీపి నాయకులు ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు జన్మదినం సంధర్భంగా ఏర్పాటు చేసిన కేకును టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి కట్ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు చంద్ర బాబు అని పేర్కొన్నారు. రాష్ట్రం, కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవలో కొన సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర రైతు




అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, హెచ్ఎమ్ పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి, దొరసాని, నారాయణమ్మ పాల్గొన్నారు.

**టీడీపీలో 6 కుటుంబాలు చేరిక...**

పామూరు మండలం అయ్యన్నకోటకు చెందిన 6 కుటుంబాలు తుమ్మా ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి, మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో వైసీపిని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైసీపి పాలన లో అరాచకాలు, అక్రమాలు తప్పా అభివృద్ధి సూన్య మన్నారు. వైసీపి పాలనలో నిత్యావసరాలు, డీజిల్, పెట్రోలు, ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారం మోపారని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పేదల ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనకు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.జయరామిరెడ్డి, ఎస్.విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు.





# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ గృహం వద్ద మండల టిడిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత బర్తడే కేక్ కట్ చేశారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులుకామనివిజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు75వ, జన్మదిన వేడుక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తొలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి చేసి తెలుగు ప్రజల పేరు ప్రఖ్యాతలలో దేశానికి చాటి చెప్పారు అన్నారు. చంద్రబాబు దూర దృష్టి కలిగిన వ్యక్తిని, ఎప్పుడూ రాష్ట్రం బాగుండాలని ఆలోచించి ఆ ప్రకారం ప్రణాళికలు రచించి అభివృద్ధి అంటే ఏమిటో చూపించే వారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో టిడిపి బలంగా ఉండి చెక్కుచెదరని రీతిలో పనిచేస్తూ రానున్న ఎన్నికలలో అధికారం చేపట్టడానికి ఆమడ దూరంలో ఉందన్నారు. చంద్రబాబు దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్థిల్లాలని దేవుడుని కోరుకుంటున్నట్టు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు మక్కిన హరిబాబు, మక్కిన కోటేశ్వరరావు, కామని వెంకట్రావు, కుందేటి వెంకట్రావు, నాగేంద్రరావు, దయానంద, జక్కుల శీను, బైసాని సుబ్బారావు, మహిళ నాయకురాళ్లు బెల్లం పద్మ, తోకల భారతి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి... రాష్ట్రాన్ని కాపాడండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామంలో మన ఊరు మన ఉగ్ర ఇంటింటికి తెలుగుదేశం శంఖారావం సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అప్పులు పాలు అయిందని ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి వేయించి మన రాష్ట్రాన్ని మనమే కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు సైకో జగన్ మరో అవకాశం ఇవ్వమంటూ ఎస్సీ ఎస్టీలు నా బంధువులంటూ చెప్పుకుంటూ పోతూ ఓట్లు అడుగుతూ వస్తున్నారని మాయమాటలు నమ్మి మరోసారి జగన్ రెడ్డికి ఓటు వస్తే రాష్ట్రం అధోగతిపాలవుతుందని ప్రతి ఒక్కరూ మనకూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నర్సారెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు, కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, ముక్కు నాసర రెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, మాలపాటి గోపాల్ రెడ్డి, గుడిపాటి రవికుమార్ రెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, తాతపూడి బుజ్జి, బలసాని కోటయ్య, మాశ పోగు ఎర్రయ్య, కూరాకు బాల నారాయణ,శ్యామల పుల్లారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, అంద్రా కనకరాజు, సుమిత్ర తిరుపతిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి,చింతల చెరువు శ్రీనివాసులు రెడ్డి కొమ్మర్ల అచ్చయ్య ఆచారీ, కత్తి కిషోర్, కత్తి అజయ్, సుంకి శాల కృపయ్య, ఉస్తెల బెంజిమెన్, షేక్ కాసిం వలి, మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, దొడ్డి చింతల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోటపాటి శ్రీనివాసులు రెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి,కోటపాటి రమేష్ రెడ్డి, కోటపాటి మనోహర్ రెడ్డి, సాని కొమ్ము నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గుమ్మ నాగూరు, గాదే జయరామిరెడ్డి, పప్పుల వెంకటేశ్వర్లు రెడ్డి,మొనపా టి నరసింహులు, మొన్నపాటి నారాయణ,గాదె వెంకటరామిరెడ్డి, బైన బోయిన వెంకట కొండయ్య, పగడాల ఆదినారాయణ, పగడాల వెంకటేశ్వర్లు, సండ్లూరి వెంకటేశ్వర్లు, పాదకమూరి వెంకటేశ్వర్లు, యారవ వెంకటరెడ్డి, బత్తుల తిరుపతయ్య, బత్తుల కొండయ్య, బోట్ల వెంకట నారాయణ రామయ్య, అబ్బులు, గోదామల యాకోబు, గుమ్మ నాగరాజు, గుమ్మ శివయ్య,గోన సౌలు, కొదమల బాబు బోట్ల నాగేశ్వరరావు, గాయం సుబ్బారెడ్డి, డాక్టర్ సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, పోతురాజు వీరబ్రహ్మం, నాగంపల్లి సుబ్బయ్య, లక్కిరెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాక్షస పాలనను తరిమేద్దాం



- సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వైసీపీ రాక్షస పాలనను తరిమేద్దామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. నిత్యం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు,మూనిట్ ఇంచార్జి గొడుగులూరి కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు ( బెంగుళూరు), గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోటరీ అధ్వర్యంలో చలివేంద్రం

చీరాల, మేజర్ న్యూస్: రైల్వే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు రైల్వే స్టేషన్ మాస్టర్ ఎన్ సింగయ్య అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని సూపరిటెండెంట్ సింగయ్య ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎన్ సింగయ్య మాట్లాడుతూ రైల్వే ప్రయాణిలకు వేసవి దాహార్తిని తీర్చేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, వంగర పూర్ణ చంద్రరావు, దోగుపర్తి వెంకట సురేష్, జీవై ప్రసాద్, కె ఆంజనేయులు, జి శివరాం ప్రసాద్, భాషా తదితర రోటరీ క్లబ్ సభ్యులు, రైల్వే స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ నవ్యాంధ్ర నవ యువకుడు, బాబుకి వయస్సు అనేది ఒక అంకె



మాత్రమే,ఎంత వయసు పెరిగితే అంత రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు, నవ్యాంధ్రప్రదేశ్ ను,అభివృద్ధి పథంలో నడిపించాలంటే, ఈ రాష్ట్రానికి, భవిష్యత్తు తరాలకి చంద్రబాబు నాయుడు విజన్ ఒక స్ఫూర్తి, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగుబెట్టించడం, ప్రజలను ప్రగతి పథంలో నడిపించడం చంద్రబాబు నాయుడు లక్ష్యం, అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన 17వ వ్యక్తిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోయారు, రాష్ట్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని అనతికాలంలోనే ఘన విజయాలను సాధించి చరిత్రలో మహోన్నత వ్యక్తిగా నిలిచారు, భవిష్యత్తు తరాలకు ఆయన ఒక స్ఫూర్తి ఒక విధాత. ఈ కార్యక్రమంలో మద్దిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు, మండవ గోపీచంద్, రావి నరసింహారావు, చుంచు హరిబాబు, నవులూరి శివకృష్ణ , వేల్పుల నాగరాజు, ముళ్ళూరి మురళి, దాట్ల వేణుగోపాల్ రాజు, నాయుడు భానుచందర్, అరగుల్లు వెంకయ్య, సుద్దపల్లి అనిల్, పోలిశెట్టి అంజి బాబు, ఎరగర్ల చైతన్య, బాపట్ల వెంకటేశ్వర్లు, చెరుకూరి వాసు, గడ్డం రవి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను కాపాడండి

### - రోడ్డు ఆక్రమణ, అక్రమ కట్టడంపై యంపిటిసి పద్మ కుమారి ఫిర్యాదు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: రోడ్డు ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని గుండ్లాపల్లి ఎంపీటీసీ పద్మకుమారి కోరారు. ఈ మేరకు శనివారం ఈవోపిఆర్‌డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.పి.టి.సి మాట్లాడుతూ గుండ్లాపల్లి గ్రామం లోని గాంధీ బొమ్మ నుండి కారు మూడివారిపాలెం పోవు ప్రభుత్వ సి.సి రోడ్డును గుత్తికొండ శ్రీనివాసరావు అనువారు ఆక్రమించి అక్ర మంగా భవనం నిర్మిస్తున్నారని చెప్పారు. దీనివలన రెండు పాలేల మధ్య స్కూల్ బస్సు తిరిగేందుకు, దేవుని ఊరేగింపు కార్యక్రమానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. గతంలో ఇదే విషయమై పలుమార్లు ఫిర్యాదు చేశామని సదరు వ్యక్తి చేత అక్రమ భవన నిర్మాణం చేయకుండా ఆపారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఎవరు పట్టించుకోరని గ్రామస్తులను వ్యతిరేకించి అతను అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని పేర్కొన్నారు. దానిని వెంటనే నిలుపుదల చేసి అతనికి చెందిన స్థలంలోనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వార్డు మెంబర్ సురేష్ బాబు, శ్యామ్ సుందర్ రెడ్డి, అనిల్ కుమార్, బ్రహ్మయ్య, సాంబశివరావు, రంగారావు, వెంకట్రావు, శ్రీనివాసులు, సురేష్ బాబు, సుబ్బారావు ఉన్నారు.



## మూడు నామినేషన్‌లు దాఖలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం శాసన సభ కు శనివారం మూడు నామినేషన్‌లు దాఖాలు వేశారని ఆర్.ఓయం.వి.ఎస్ లోకేష్ రావు తెలిపారు.



బి.ఎస్.పి తరుపున ఇత్తడి శివ ప్రసాద్ రెండు సెట్లు నామినేషన్‌లు దాకలు చేశారు. దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తరుపున ప్రముఖ న్యాయవాది వీరపనేని రంగ నామినేషన్ దాఖాలు చేసినట్లు ఆర్‌ఓ తెలిపారు. ఇప్పటి వరకు పది మంది అభ్యర్థులు నామినేషన్‌లు వేసినట్లు ఆర్‌ఓ లోకేశ్వర రావు తెలిపారు.

# కూటమి అభ్యర్థులకు బీసీ సంక్షేమ సంఘం మద్దతు

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర పాలన నుండి ప్రజలను రక్షించేందుకు ఎన్డీఏ కూటమి ఏర్పడిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి సభ్యులకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. సంక్షేమ సంఘం తరపున రాష్ట్రవ్యాప్తంగా అన్ని బిసి కులాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేసిన అనంతరం ఎన్డీఏ కూటమికి మద్దతు తెలియజేసినట్లు చెప్పారు. రేపల్లెలో అనగాని సత్యప్రసాద్ విజయానికి సంఘం ఆధ్వర్యంలో బీసీ కులాలన్నీ సహకరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి రాజధాని లేదు, పోలవరం పూర్తి చేయలేదు, ఆర్థికంగా అప్పులు పాలు చేసిన వైసీపీ పాలన నుండి ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు చంద్రబాబు నాయుడిని ఎన్నుకో వలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. అధికార పార్టీ నేతలు సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారే కానీ అమలు చేయడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. నా ఎస్సీ, నా బిసి, నా ఎస్టీ అంటున్న ముఖ్యమంత్రి ఎస్సీ ,ఎస్టీ, బీసీలపై జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో బీసీలపై దాడులు గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగాయన్నారు. బీసీ ఎస్సీ ఉద్యోగులను ప్రాధాన్యత లేని పోస్టుల్లో నియమించారని ఆరోపించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించడం, బీసీ ఫైనాన్స్ సంస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపిం చారు. గత ప్రభుత్వం బీసీ ఫైనాన్స్ సంస్థల ద్వారా బీసీలలో కులవృత్తులు చేసుకునే అనేకమందిని



ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాలు బ్యాంకుల ద్వారా ఇప్పించి చిన్న పరిశ్రమలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత చిన్న పరిశ్రమలన్నీ మూతపడ్డాయని కులవృత్తులకు ఆదరణ లేదని ధ్వజమెత్తారు. బీసీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించి ఆయా సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్మోహ రెడ్డిదే అన్నారు. రాష్ట్రానికి మంచి నాయకత్వం ఉన్న చంద్రబాబు నాయుడు అవసరమని అన్నారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్ పేరం జయసీల రావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, ప్రకృతి విధ్వంసం పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపించారు. విద్య రంగంలో అనేక మార్పులు తీసుకొస్తున్నట్లు ప్రచారం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, విద్యా వ్యవస్థను అతలాకుతలం చేశారని మండిపడ్డారు. వైద్య రంగానికి సంబంధించి ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆటకెక్కించారని, కార్పొరేట్ వైద్యశాలలకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పేదలకు వైద్య సదుపాయం అందని పరిస్థితుల్లో దాపురించాయని అన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాలని అలాంటిది రాష్ట్రంలో పరిశ్రమలను పారద్రోలిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఆదాయ వనరులు పెరగాలంటే ప్రజల జీవన ప్రమాణ స్థాయిలు పెరగాలంటే పరిశ్రమలు రావాలన్నారు. చెన్నై మహారాష్ట్ర పారిశ్రామికరంలో ముందు ఉండగా మన రాష్ట్రం పారిశ్రామిక ప్రగతికి నోచుకోక పోవడం విచారకరమన్నారు. ఉన్న పరిశ్రమలను పంపించివేసి కొత్త పరిశ్రమలను తీసుకురాకపోవడంతో యువత పెద్ద ఎత్తున నిరుద్యోగులుగా మారి ఉపాధి అవకాశాలు కోల్పోయారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. కనీసం పోలవరం లాంటి ప్రాజెక్టును కూడా నిర్మించలేకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలకులు ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ చెట్లు నరికి వేయడం కొండలు గుట్టలు తవ్వి వేయటం, ఇసుక తవ్వకాలతో విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. ప్రకృతి విధ్వంసం మూలంగా మానవ వనరులు దెబ్బతిన్నాయని భూగర్భ జలాలు అడుగంటాయని చెప్పారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి సమర్థవంతమైన పాలన అందించేందుకు నాయకత్వ లక్షణాలు కలిగిన చంద్రబాబు నాయుడు అవసరమన్నారు. నియోజకవర్గం ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించే గొప్ప మనసున్న నాయకుడు అనగాని సత్యప్రసాద్ అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి యువత భవిష్యత్తుకు, ఎన్డీఏ కూటమి లోని టిడిపి జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ, పోలేరమ్మ దేవతల ఉత్సవాలు ప్రారంభం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె గ్రామంలో గ్రామదేవతలు అంకాలమ్మ పోలేరమ్మ దేవతల ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా దేవస్థానం ఆవరణను రంగులతో పచ్చని చలువ పందిర్లతో మామిడి వేప తోరణాలతో విద్యుత్ దీపాలంకరణ చేశారు. శనివారం ఉదయం అంకాలమ్మ పోలేరమ్మ పోతురాజుల విగ్రహాలు శీతల యంత్రంలను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం తప్పెట్లు డప్పువాయిద్యాలతో చల్లకుండలు ఎత్తుకుని గ్రామంలో ఇంటింటికి తిరిగి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొన్నది.

## సౌండ్ పొల్యూషన్ చేసే వారిపై చర్యలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: అనాధ రైజడ్ సైలెన్సర్ పెట్టుకుని వాహనాల మీద తిరుగుతూ సౌండ్ పొల్యూషన్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ పేర్కొన్నారు. టంగుటూరు సమీపంలోని టోల్ ప్లాజా వద్ద సిఐ రంగనాథ్ తన సిబ్బందితో శనివారం సింగరాయకొండ సర్కిల్ పరిధిలో సైలెన్సర్ పెట్టుకొని తిరుగుతున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పలు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి పరిశీలించారు. ఏ ద్విచక్ర వాహన దారుడైన సైలెన్సర్ మార్చి అత్యధికంగా సౌండ్ పొల్యూషన్ వచ్చే విధంగా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సంబంధిత ద్విచక్ర వాహనదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ రంగనాథ్ ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థల పని చేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఒంగోలు నగరసమితి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి అసిస్టెంట్ కమిషనర్ వారితో ఏఐటీయూసీ నాయకులు శ్రీరాం శ్రీనివాసరావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకు రావలసిన కొబ్బరి నూనె, బట్టలు కుట్టుకూలీ సబ్బులు వంటివి 6 సంవత్సరాలుగా సరిగా అందడం లేదని కొబ్బరినూనె గత ఆరు సంవత్సరాల నుంచి ఇవ్వటం లేదని వెంటనే ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ వారు స్పందిస్తూ సంబంధిత అధికారులతో, గుమస్తాలతో మాట్లాడి పై సమస్యలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేస్తామని బ్యాంక్ అధికారులతో మాట్లాడతామని రావలసిన 27 మంది వేతన బకాయి చెల్లిస్తామని, పర్మినెంట్ కార్మికుల సమస్యలు కూడా వెంటనే పరిష్కారం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నగర యూనియన్ నాయకులు బందిల్ల సుబ్బారావు, ఆనంద్, ఏలియా, కుమ్మరి సాల్మన్, హరికృష్ణ, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం బాపట్ల అసెంబ్లీ నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు







బాపట్ల మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద గల తహసిల్దార్ కార్యాలయంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొచ్చర్ల వినయ్ రాజు ఒక సెట్టు, మరో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల మురళి ఒక సెట్టు, బిజెపి జనసేన తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన హరి కుమారి తెలుగుదేశం పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిహెచ్ శ్రీధర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు బి శ్రీకాంత్, ఎం శ్రావణ్ కుమార్, కె స్ఫూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రధాత,టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైటెక్ రంగాన్ని సృష్టించి దేశవిదేశాల్లో ఎంతోమందికి ఉపాధి కల్పించి అభిమానాన్ని పొందిన మహానాయకుడు చంద్రబాబు నాయుడు అని అదేవిధంగా ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో సరికొత్త సంక్షేమ పథకాలను సృష్టించి అన్నివర్గాల ప్రజలకు అందజేసిన ఘనత చంద్రబాబునాయుడుకు దక్కుతుందని అంతేకాకుండా రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీతోనే సాధ్యమని భగవంతునిదయ రాష్ట్రప్రజల ఆశీస్సులు పొంది ప్రశాంతంగా ఆరోగ్యవంతులుగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ మండల టీడీపీ జనసేన బిజెపి నాయకత్వం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలు ఓపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నరసం తెలుగు బడిలో చేరండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆధునిక విద్యావిధానంలో అన్ని సబ్జెక్టులు ఇంగ్లీషు లోనే నేర్చుకుంటున్న నేటి విద్యార్థులు తెలుగులో తప్పులు లేకుండా వ్రాయడం, ఉచ్చారణ దోషాలు లేకుండా చదవడంలో చాలా ఇబ్బంది పడటం మనం గమనిస్తున్నాం. ఇటువంటి నేపథ్యంలో తెలుగు ఉపాధ్యాయురాలిగా 30 ఏళ్ళ విశేష అనుభవం కలిగిన సింహాద్రి జ్యోతిర్మయి ఈ వేసవి సెలవులను పురస్కరించుకుని చిన్నారులకు తెలుగు నేర్పడానికి 30 రోజుల ప్రత్యేక శిక్షణా తరగతులను 1 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించాలని భావించారు. మా నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) ఉపాధ్యక్షురాలు అయిన వీరు నరసం తరపున ఈ శిక్షణా తరగతులను ఒంగోలు హౌసింగ్ బోర్డులోని నరసం కార్యాలయంలో నిర్వహిస్తారని, ఆ సంస్థ గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ ఒక ప్రకటన చేశారు. ఆసక్తి ఉన్నవారు 9866014619 అనే నెంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు.

## ట్రాక్టర్ బ్యాటరీలు అపహరణ





పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చట్లమడుగు గ్రామానికి చెందిన నలిపినేని వెంకటనారాయణకు సంబంధించిన రెండు ట్రాక్టర్ల బ్యాటరీలు అపహరణకు గురయ్యాయి. రోజు మాదిరి లాగా ఆయన ట్రాక్టర్లు ఇంటి దగ్గర పెట్టి ఉన్నారు. ఉదయం లేసి చూడగానే రెండు ట్రాక్టర్ లోని రెండు ఫ్యాక్టరీలు మాయమయ్యాయి. 100కు సమాచారం చేరవేశారు. నేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్ బ్యాటరీలు దొంగ తనానికి పాల్పడిన దొంగలను పోలీసులు వెంటనే పట్టుకోవాలని కోరారు.

## ప్రకాశం పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్‌గా మహ్మద్ జాఫర్ సాదిక్ బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహ్మద్ జాఫర్ సాదిక్ తిరుపతి పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై శనివారం ప్రకాశం పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇండియన్ పోస్టల్ సర్వీసెస్-2016 బ్యాచ్‌కి చెందిన అధికారి ఈ సందర్భంగా ప్రకాశం డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్, సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్స్, వివిధ పోస్టల్ యూనియన్స్, అసోసియేషన్స్ సభ్యులు, తపాలా శాఖ ఉద్యోగులు వారిని కలిసి తమ హార్దిక శుభాకాంక్షలు తెలియచేశారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాలు పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జె పంగులూరు మండలంలోని రామకూరు చిట్టిబాబు శ్రీమతి వెంకట కుమారి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ హాజరై వరుడు సాయి కృష్ణ కు ఆశీస్సులు తెలిపారు. అదేవిధంగా మానం రాంబాబు శ్రీమతి విజయలక్ష్మి దంపతుల కుమారుడు వంశీకృష్ణ వివాహం సందర్భంగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. మిన్నెకంటి హరిబాబు (లేటు) శ్రీమతి లింగమ్మ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై చిఎలఎసౌ:-ఆశ్రిత కు ఆశీస్సులు తెలిపారు. మిన్నెకంటి శ్రీనివాసరావు శ్రీమతి అరుణ దంపతుల కుమారుడు మహేష్ వివాహం సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. మిన్నెకంటి మస్తాన్ రావు కాలికి శస్త్ర చికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు చందలూరు గ్రామ వాస్తవ్యులు చిట్టాబత్తిని శ్రీనివాసరావు (లేటు) శ్రీమతి పద్మావతి (లేటు) దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు దుర్గా చైతన్యకు ఆశీస్సులు తెలిపారు.కొరిశపాడు మండలం రాచపూడి గ్రామ వాస్తవ్యులు తలపనేని శ్రీనివాసరావు శ్రీమతి విజయలక్ష్మి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా వినయ్ చౌదరి కు ఎమ్మెల్యే రవికుమార్ ఆశీస్సులు తెలిపారు. అద్దంకి పట్టణ వాస్తవ్యులు చోడా సీతారామాంజనేయులు శ్రీమతి లక్ష్మి అన్నపూర్ణ దంపతుల కుమారుని వివాహం అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులు డా ప్రభాత్ రంజన్ కుమార్, భువనేశ్వరి కు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులుకు రూ.6 వేలు పెన్షన్

### - ప్రభుత్వమే ఇంటి నిర్మాణం, ఉచిత విద్యుత్ - డాక్టర్ గొట్టిపాటి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం ఎర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే విభిన్న ప్రతిభ వంతులుకు 6 వేలు పెన్షన్,. గృహ నిర్మాణం చెప్పడతారని అదేవిధంగా ఉచిత విద్యుత్‌ను అందిస్తారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో శనివారం విభిన్న ప్రతిభ వంతులు తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పెద్దలారా ప్రతిభావంతులారా నాకు మీ బాధలు తెలుసు అంగవైకల్యంతో ఉన్న మీరు ఎలా ఇబ్బందులు పడతారో తెలుసు నేను ఒక డాక్టర్ ని నాకు రోగులు కష్టాలు తెలుసు. అంగవైకల్యంలో ఉన్నవారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారో మానవత్వంతో వారిని ఆదుకోవాలనే కరుణ జాలి దయ ఈ ప్రభుత్వానికి లేదని దర్శి నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మీకు పెన్షన్ పెరగాలన్న, మీ కార్పొరేషన్ ఆర్థిక పరిపుష్టి మనుగడ జరగాలన్న, విభిన్న ప్రతిభావంతుల టాలెంట్ కు తగినట్టుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగాలన్న చంద్రబాబు కావాలి మళ్లీ చంద్రన్న రావాలి దానికి మీ వంతుగా అందరూ తెలుగుదేశం పార్టీ కోసం ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో గుంటూరులో మహిళను కార్పొరేషన్ చైర్మన్ గా చేసి ఆ పదవి విలువ తీసేశారు. ఆనాడు కోటేశ్వరరావు అన్న చైర్మన్ ఉన్నప్పుడు ఆ పదవికి ఉన్న గౌరవం మీ అందరికీ తెలుసు. అన్న చేసిన సేవలు కూడా మీ అందరూ చూశారు. ఆనాడు ఎన్టీఆర్ దగ్గర నుండి ఈనాడు చంద్రబాబు నాయుడు వరకు కోటేశ్వరావు అన్న వికలాంగుల సమస్యల కోసం



నిరంతరం పాటుపడుతూ ఆంధ్ర రాష్ట్రం పార్టీ అభివృద్ధి కోసం గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు. అందుకే మన దర్శి కి కూడా వచ్చి మీ అందరితో సమావేశమై మన పార్టీకి అండగా ఉండాలని వచ్చారు. నాకు మద్దతు ఇవ్వండి నన్ను గెలిపించండి మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను మీ సమస్యలు తీరుస్తాను నన్ను నమ్మండి మీ అక్కగా మీ చెల్లిగా మీ తోబుట్టువుగా ఆదరించండి ఆశీర్వదించండి. మీ సమస్యలపై తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని వైసీపీ జగన్ ప్రభుత్వం మిమ్మల్ని కూడా మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పూదాటి సునీల్ ఏంటోని కుమార్ ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకట్రావు, నియోజకవర్గం అధ్యక్షులు పూసల ఓబయ్య, ఐదు మండలాల విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు దర్శి నియోజకవర్గంలో దాదాపు 500 మంది విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## మనందరి ప్రభుత్వంలో కందుకూరును ప్రకాశంలో చేరుద్దాం

### - 7వ వార్డులో ఇంటూరి సౌజన్య ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య శనివారం కందుకూరు పట్టణంలోని 7వ వార్డు విజయబాలాజీ కళ్యాణ మండపం, పోలీస్ పెట్రోల్ బంక్ ఉత్తరం వైపు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ, వచ్చేనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. కందుకూరు నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలతో ఏమాత్రం సంబంధం లేకుండా, కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపారని రాబోయే మనందరి ప్రభుత్వంలో కందుకూరు తిరిగి ప్రకాశం జిల్లాలో చేరుస్తారని సౌజన్య పేర్కొన్నారు. ఇంకా నియోజకవర్గంలోనే పరిశ్రమలు స్థాపించి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాష, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, స్థానిక నాయకులు షేక్ మహబూబ్ బాషా, రూబి, మద్రిపూడి శ్రీను, బిజెపి నాయకులు ఉన్నం భాస్కర్, దివి వెంకటేశ్వర్లు, చల్లా హరిబాబు, చెరుకూరి కోటేశ్వర రావు, బెజవాడ శ్రీను, నారాయణ, షేక్ హఫీజ్, సయ్యద్ ముస్తఫా, సయ్యద్ జమీర్, షేక్ భాష, షేక్ రహంతుల్లాషా, షేక్ ముస్తఫా, షేక్ అబ్దుల్ అజీమ్, షేక్ రసూల్ భాష, షేక్ సమీర్, షేక్ యుసఫ్, షేక్ ఖాదర్ బాషా, షేక్ భాషావలి, కందుకూరు నియోజక వర్గ



ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పట్టణ బిజెపి అధ్యక్షులు మన్నెపల్లి వరప్రసాద్ రావు, ప్రవీణ్ కుమార్, ముప్పవరపు వేణు,మచ్చ మనోహర్, గుమ్మ శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మి రాజ్యం, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి భారీగా చేరికలు

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని నమ్మకంతో టిడిపిలోకి ప్రతి రోజు చేరికలు భారీగా



కొనసాగుతున్నాయి. వందలాది కుటుంబాలు వై.కా.పాను వీడి టిడిపిలో చేరుతున్నారు. దర్శి దర్శి నియోజకవర్గ ఎన్‌డిఏ కూటమిఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో దర్శి, కురిచేడు, దొనకొండ మండలాల్లోని మూడు గ్రామాల్లోని కాంగ్రెస్ వైఎస్ఆర్సిపి పార్టీల నుండి వందలాది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దర్శి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చందలూరి ఎలీషా టిడిపి లో చేరారు. దర్శి మండలం చందలూరు గ్రామం నుండి వై.కా.పా నుండి టిడిపిలోకి 30 కుటుంబాలు, కురిచేడు మండలం బోధనంపాడు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. అలాగే దొనకొండ మండలం తెల్లబాడు గ్రామంలో 35 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మూడు మండలాల నుండి చేరిన కుటుంబాల వారికి ఎన్‌డిఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీవెన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అంటే ఒక విజన్

దర్శి, మేజర్‌న్యూస్: చంద్రబాబు అంటే ఒక విజన్ ఒక వైబ్రేషన్ అలాంటి అపర మేధావి ఆంధ్ర రాష్ట్రానికి నాయకుడు అవడం మనందరి అదృష్టం ప్రపంచ దేశాలలో చంద్రబాబు నాయుడు ఖ్యాతి అపారం ఐటీ ఉద్యోగులు జేజేలు పలికే చంద్రబాబు నాయుడు 75వ బర్తడే జరుపు కోవటం మనందరి అదృష్టం అని దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి టిడిపి ఆఫీసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు



నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు దర్శి మున్సిపాలిటీ చైర్మన్ పిచ్చయ్య భారీ కేకు కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ విభజన ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికగా విజనరీ ఉన్న నేత ఆంధ్ర రాష్ట్రానికి నడిబొడ్డులో అమరావతి రాజధాని రూపకల్పన చేసిన ముందుచూపు ఉన్న వ్యక్తి, పోలవరం నిర్మాణం, వైజాగ్ ఐటీ పరిశ్రమ అభివృద్ధి ఫార్మా పరిశ్రమ అభివృద్ధి, అనంతపురంలో కియా వంటి పరిశ్రమలతో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి విదేశాల్లో పారిశ్రామికులను పెట్టుబడులకు రప్పించి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో దిశ నిర్దేశ ఉన్న మహోన్నత వ్యక్తి. చంద్రబాబు అంటే ఒక క్రమశిక్షణ చంద్రబాబు అంటే ఒక విజన్ అలాంటి విజనున్న నేతతో నేను రాజకీయ ప్రవేశం చేసి ఆయనతో ప్రయాణం చేయడం నా అదృష్టం నాకు దర్శి నియోజకవర్గం నుండి అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం చంద్రబాబు నాయుడుకు నేను రుణపడి ఉంటాను. దర్శి ప్రజలకు సేవ చేసేందుకు చంద్రబాబు విజన్ లో దర్శి అభివృద్ధికి బాటలు వేస్తాను. మౌలిక సదుపాయాలను కల్పించే లక్ష్యంతో అభివృద్ధికి రూపకల్పన చేస్తాను. విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, రోడ్లు వంటి సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు పారిశ్రామిక అభివృద్ధికి నేను కట్టుబడి పని చేస్తాను. నన్ను ఆదరించండి అభిమానించండి మీ ఆడబిడ్డగా మీ ఇంటి బిడ్డగా మీ వారసురాలుగా నన్ను దీవించండి. ఈ కార్యక్రమం అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్నదాని కార్యక్రమం చేశారు. జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, దర్శి మున్సిపాలిటీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, మున్సిపాలిటీ కౌన్సిలర్లు అన్ని మండలాల నుండి వచ్చిన టిడిపి జనసేన బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే పేదరిక నిర్మూలన: మంత్రి సురేష్





టంగుటూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగనన్నతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండెపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరులోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో శనివారం రాత్రి జరిగిన పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికి, పార్టీలకు, మతాలు కతీతంగా నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారుల ఖాతాలోకే జమ చేయడం జరిగిందని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు అక్క చెల్లెమ్మల ఖాతాలోకి జమ చేసి వారు ఆర్థికంగా ఎదుగుటకు, పేదరికం నిర్మూలించుటకు జగనన్న కంకణం కట్టుకున్నారని తెలిపారు. నా ఎస్టీ, నా ఎస్సీ, నా బీసీ, నా మైనార్టీ అని జగనన్న పేదల పక్షపాతగా నిలిచిపోయారని తెలిపారు. విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదుగుటానికి జగనన్న ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని తెలిపారు. అలాగే ఫీజు రీయంబర్స్మెంట్, అమ్మ ఒడి, విద్యా దీవెన, పథకాల ద్వారా పేద వారి చదువులకు ప్రోత్సహించారని తెలిపారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించారని తెలిపారు. గ్రామాలలో సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు చేర్చారని తెలిపారు. గత ప్రభుత్వాలు పెత్తందారి విధానాల అమలు పరుస్తూ సమాజంలోనే పేద ప్రజలను మరింత పేద ప్రజలుగా చేశారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ మాటలు వినొద్దని, దానివలన రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని తెల్పి చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నిక లలో కొండెపి వైకాపా ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు పార్లమెంటు వైకాపా ఎంపీగా చెవిరెడ్డి భాస్కర రెడ్డిని గెలిపించి, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, నాయకు లు పుట్ట వెంకట్రావు, సుధానగుంట నారాయణరావు, కొమ్ము ప్రభుదాసు, పలువురు నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాచారం ఇస్తే తక్షణమే స్పందిస్తాం



కొండపి, మేజర్‌న్యూస్: ఏదైనా అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అందుబాటులోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇస్తే తక్షణమే స్పందిస్తామని కొండపి అగ్నిమాపక కేంద్రాధికారి సీహెచ్ వెంకట్రావు తెలిపారు. శనివారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకాధికారి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగ్నిమాపక శాఖ అందించే సేవలు గురించి వివరించారు. కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వహకులు మాస్టార్ బాల బ్రాహచారి, హ్యాపీ కిడ్స్ హైస్కూల్ హెచ్ఆర్ యుగంధర్, పలువురు పెద్దలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ వార్డు మెంబర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయంలో గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి బావమరిది, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివా స రెడ్డి కుమారుడు డా.అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం, టీడీపీ కంచుకోట ముండ్లపాడు పంచాయతీ పరిధిలోని బురుజుపల్లె తండా 14వ వార్డు మెంబర్, వార్డుకు సంబంధించిన 50 టీడీపీ కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వైసీపీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామ న్నారు.

## 4 నామినేషన్లు దాఖలు



కొండపి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కొండపి అసెంబ్లీ స్థానానికి శనివారం 4 నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అరవకుమార్ తెలిపారు. ఆర్వో తెలిపిన వివరాల మేరకు, వైయస్సార్ పార్టీ నుంచి ఆదిమూలపు సురేష్ తరుపున ఓ సెట్ నామినేషన్ ఆ పార్టీ నాయకులు దాఖలు చేశారు. అలాగే పిరమిడ్ పార్టీ తరుపున మెండా బాలకోటయ్య, బీఎస్పీ తరుపున రావినూతల మాత్రిక, స్వతంత్ర అభ్యర్థిగా మామిడి మాల్యాద్రి నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు ఆర్వో తెలియజేసారు.



## 15వ వార్డు ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలోని 15వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన దర్శి నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి MLA అభ్యర్థి లిడా//గొట్టి పాటి లక్ష్మీలి గారు మరియు లిమాగుంట చరితలి గారు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, నియో జకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి టౌన్ అధ్య క్షులు వాసు, కౌన్సిలర్ కల్లూరి మహేశ్వరీ, టిడిపి నాయకు లు మల్లి, సురేష్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్య కర్తలు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ సంవత్సరం జన్మదిన వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి తాతయ్య గొట్టిపాటి రాంబాబు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో దర్శి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీకి, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సైకో జగన్ ప్రభుత్వం పోవాలని చంద్రబాబు ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. అలాగే మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాస రావు తదితర నాయకులు భారీ కేకలు కట్ చేసి నాయకులు కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, నాయకులు సత్యం, మాజీ సర్పంచ్ మెదరమెట్ల వెంకట్రావు, గుంటుపల్లి రంగనాయకులు బేతపూడి రామారావు, దొడ్డాల శేషగిరిరావు, దొడ్డాల రామయ్య, వీరపనేని సుబ్బారావు, మేదరమెట్ల వీరనారాయణ, కుమ్మిత పేరారెడ్డి, మేదరమెట్ల పిచ్చారావు, గోపనబోయిన శ్రీనివాస రావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరిన నువ్వల రాఘవరావు





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సంతనూతలపాడు గుమ్మళంపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపెస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ కుమార్ ని ఆశీర్వాదించాలని కోరి మరియు వైసీపీ సీనియర్ నాయకులు నువ్వల రాఘవరావు వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. 20 కుటుంబాలకు టీడీపీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, పార్లమెంట్ సెక్రటరీ తన్నీరు, గ్రామ పార్టీ అధ్యక్షులు మొలకలపల్లి శ్రీనివాసరావు, పార్లమెంట్ రైతు అధ్యక్షులు నెప్పల సుబ్బారావు, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, నెప్పల కనకయ్య, మండల సెక్రటరీ నరసింహారావు, బొడ్డపాటి రమణారావు, బొడ్డపాటి వెంకటరమయ్య, నెప్పల చిన్న, బొడ్డపాటి పున్నారావు, బొడ్డపాటి శేఖర్, చేజర్లయ్య, జనసేన నాయకులు తాతినేని రాము, ప్రసాద్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, కుంచాల రాజు,,షేక్ మౌలాస, రావులపల్లి సురేష్, నార్నె మాధవి, బీజేపీ నాయకులు ఆనంద్ బాబు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మీ, తనయు డు బుర్రా వెంకట సాయి ఉలవపాడు గ్రామంలోని కొత్త రైల్వే రోడ్డు,పాత రైల్వే రోడ్డు దర్గా సెంటర్లో శనివారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని వారు కోరారు. కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయ సాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిల మస్తానమ్మ, జడ్పిటిసి అరుణ, మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, జె.సి.ఎస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 24న అశోక్ రెడ్డి నామినేషన్



గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజక వర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన ముత్తుముల అశోక్ రెడ్డి ఈనెల 24వ తారీఖు నామినే షన్ దాఖలు చేయడానికి ఆర్టీసీ బస్టాండ్ సమీపం నుండి గిద్దలూరు ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో వచ్చును న్నారు. టిడిపి జనసేన బిజెపి అభిమా నులు, కార్య కర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమ మం దిగ్విజయం చేయవల సిందిగా ముత్తుముల అశోక్ రెడ్డి టిడిపి ఇన్చార్జి (మాజీ ఎమ్మెల్యే) కోరారు.